స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 267 • హైద్రాబాద్ మంగళవారం 16-10-62 • 4 పేజీలు 7 నయాపైసలు

చైనీయులను గెంటివేయుటకు దేశప్రజ ఏకంకావాలి

మాజీ కమ్యూనిస్టు యం. పి. విజ్ఞప్తి

త్రివేంద్రం అక్టోబర్ 15

పార్లమెంటు మాజీ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. టి. పుంజూస్ (కేరళ) చైనా దురాక్రమణ దారులను గెంటి వేయాలని, యీవిషయంలో భారతీయులంతా ఐక్యముక్యంతో నుండాలని అభ్యర్థించాడు.

పెరుగుచున్న ధరలను నిరోధించుటకు కమ్యూనిస్టుపార్టీ, ఏ. ఐ. టి. యు. సి. ఆధ్వర్యమున యేర్పాటు చేయబడిన బహిరంగసభలో శ్రీ పుంజూస్ నిన్న ప్రసంగిస్తూ పై విజ్ఞప్తిచేశారు.

యెమెన్ రాజు చనిపోలేదట

కైరో, అక్టోబర్ 15: ఇటీవలి యెమెన్ విప్లవ సందర్భముగా రాజు ప్రాసాదంలో హతమార్చబడినట్లు పేర్కొనబడిన యెమెన్ రాజు మహ్మద్ బాకిర్ తీవ్రమైన గాయంతో ఎలాగో తప్పించుకొని ప్రస్తుతం సౌదీ అరేబియాలో వున్నట్లు మధ్యప్రాచ్య వార్తాసంస్థ నేడు తెలిపింది. బాకిర్ చికిత్సకయి యెమెన్ రాజును దహరాన్‌కు చేరుస్తున్నారట. ఇమాంఅల్ మహ్దీ అను యెమెన్ గ్రామంలో తలదాచుకొని తనకాశ్రయమిచ్చిన గ్రామాధికారికి కానిక బాకీయాలలో పాల్గొనని వాగ్దానం చేశాడట.

దురాక్రమణ చింతతో నమ్మకద్రోహం చేస్తున్న చైనా ధోరణి

కొలంబో పత్రికా గోష్ఠిలో ప్రధాని శ్రీ నెహ్రూ స్పష్టీకరణ

ప్రస్తుతం సింహళ భారతీయుల సమస్య పరిశీలించలేదని జవాబు

నేపాల్ పట్ల ఇండియా విధానం ఏమీ మారలేదని ప్రకటన

కొలంబో, అక్టోబరు 15

చైనాతో ఏర్పడిన సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని భారతదేశము ఎంతగా ప్రయత్నిస్తున్నప్పటికీ చైనాయే ముందుగా కొంత ప్రాంతాన్ని స్వాధీనం చేసుకొని ఆతర్వాత ఆ ప్రాంతాన్ని గూర్చి సంప్రదింపులు జరుపుకుందామనే ధోరణిలో వ్యవహరిస్తున్నదని ప్రధాని శ్రీ నెహ్రూ ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో తెలిపారు.

తూర్పు ప్రాంతము నుండి చైనా ముందు వైదొలగాలి. ఆ ప్రాంతంలో చైనావారు తిష్ఠవేసుకు కూర్చోడం ఇండియా అనుమతించదు. పైగా అక్కడే ఉండి ఆ ప్రాంతాన్ని గురించి చేరాలాడేపద్ధతి కాగుండదు అని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

నేడు గంటన్నర ప్రధాని శ్రీ నెహ్రూ విలేఖరుల గోష్ఠిలో పాల్గొన్నారు. మొత్తము 50 మంది విలేఖరులు హాజరయ్యారు.

నేపాలో చైనా దురాక్రమణకు పూనుకొనేముందే ఎన్నడో భారత ప్రభుత్వం చైనాకు చేసిఉన్న సూచనలో ప్రధాన సరిహద్దు సమస్య తరుణాత పరిశీలనకు చేపట్టబడినా తగు చర్యలకు అనువయిన వాతావరణాన్ని కల్పిస్తూ శీఘ్రతను తొలగించేందుకై తీసుకోవలసిన చర్యల పరిశీలనకు భారతాధికారులతో సంప్రదించాలని స్పష్టపరిచిఉంది. పైగా ఈ శూన్య ప్రాంతంలో చైనా దురాక్రమణకు పూనుకొనవే పూనుకొన్నది. అప్పుడిక బైదొలిగి తేగానిశ్చిత్రలు పాధ్యపడవని ఇండియా చెప్పాల్సివచ్చిందని ప్రధాని శ్రీ నెహ్రూ వివరించారు. ఎవ్వాళ్లనుండో భారత సరిహద్దులేవో చైనా ప్రభుత్వానికి చెబుతూ వేఉన్నాం. భారత ప్రభుత్వం చెబుతున్నదేమిటో చైనాకు స్పష్టముగా తెలుసు. అయినా సరిహద్దులన్నీ మావేనంటూ దురాక్రమణకు పూనుకొంటోంది. ఇటువంటి పరిస్థితిలో చైనాతో ఇండియా వ్యవహరించడం కష్టమైనదేనని ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇటీవల చైనా బలగాల మధ్య జరిగిన ఒప్పందములో ఉభయదేశాల సరిహద్దుగా మక్‌మాహన్ రేఖను చైనా పాటించిందనికూడా శ్రీ నెహ్రూ ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలిపారు.

పాకిస్తాన్ చైనాలమధ్య సరిహద్దు చర్చలు సమంజసమైనవి కావనీఉభయ దేశాలూ సరిహద్దు ఒప్పందం కుదుర్చుకోడం అక్రమమనీ ఇండియా ప్రభుత్వము పాకిస్తాన్‌కు తెలిపిందనికూడా ఆయన అన్నారు.

సింహళం భారతీయుల సమస్య

సింహళ భారతీయుల సమస్యను తాను సింహళ ప్రధానితో చర్చించలేదని తాను అనేక కార్యక్రమాల మధ్య అటూఇటూ తిరిగడమే సరిపోతున్నదనీ ఒక విలేఖరి ప్రశ్నకు శ్రీ నెహ్రూ జవాబిస్తూఅన్నారు. అయినా యీ సమస్య ఐదు పది నిమిషాలలో పరిశీలించబడగలది కాదు. చాలా జాగ్రత్తగా ఆలోచించాల్సిన అంశ అన్నారు. నిన్న ఉదయంసింహళ ప్రధాని శ్రీమతి బండారునాయకేతో శ్రీ నెహ్రూ సింహళ భారతీయుల సమస్యపై సూత్రప్రాయముగా చర్చలు జరిపినట్లు సింహళపత్రికలు నేటి ఉదయము ప్రకటించినదానిపై శ్రీ నెహ్రూ పై వివరణ చేశారు.

సింహళ భారతీయుల సమస్య సంతృప్తికరంగా పరిష్కారం కావాలని ఆతురత ఉన్నదనీ బండి పరిష్కారమైతే సంతోషమేననీ పేర్కొని శ్రీ నెహ్రూ ముందట్లో వివరాలను అధికారుల స్థాయిలో చర్చిస్తే ఆ విమ్మట ఉన్నత స్థాయి రాజీలన జరుప వచ్చునన్నారు.

నేపాల్ వ్యవహారం

భారత దేశం నేపాల్ విప్లవకారులకు సాయపడుతున్న దన్న ఆరోపణ నిరాధారమని యీ గోష్ఠిలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటించారు. ఇండియా స్థావరముగా నేపాల్‌పై తిరుగుబాటు చేసే వారిని ఇండియా అనుమతించదనీ నేపాల్ తిరుగుబాటు వారులకు ఇండియా ఆయుధాలు ఇవ్వడనీ నేపాల్ రాజుకు స్పష్టముగా చెప్పి ఉన్నామన్నారు. నేపాల్ ఆంతరంగిక పరిస్థితుల పట్ల ఇండియా కేమీ సంబంధం లేదని శ్రీ నెహ్రూ ప్రస్తావించారు. నేపాల్ రాజు కూడా కొన్ని ప్రకటనలు చేశారు. వాకు చాలా విచారం అనిపించింది. వాని తిరుగు ప్రకటనలు నేను చేయలేదు. వాని వల్ల పరిస్థితి మరింత అయోమయం అవుతుంది అని శ్రీ నెహ్రూ వివరించారు. ఈ పరిస్థితుల వల్ల నేపాల్‌కు ఇండియా కాస్తున్న సహాయాన్ని గురించిన విధానంలో మార్పేమీ లేదు కూడా శ్రీ నెహ్రూ స్పష్టపరిచారు.

బాండుంగ్ సమావేశాన్ని గురించిన ప్రశ్నకు జవాబిస్తూ యిదివరకే తాను తెలిపి ఉన్నట్లు మరో బాండుంగ్ రాజ్యాల సమావేశానికి యిది అవసరాదనీ మరో అనువైన సమయానికి వాయిదావేయాలని ఇండియాసూచించిందనీ తెలిపారు

ఆఫ్రో ఆసియా ఉమ్మడి మార్కెటు

ఆఫ్రో ఆసియా ఉమ్మడి మార్కెటును గురించి ప్రస్తావిస్తూ యిప్పుడీ పదానికి పరిణామ అర్థమేమీ కుదరలేదర ఆఫ్రో ఆసియా ఉమ్మడి మార్కెటు అవసరమనుకుంటే దానికై కృషిక్రమేనీ రూపొందాలని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ వాడు కావలసింది ప్రపంచ మార్కెటు ఐక్యరాజ్యసమితి ఆర్థిక సాంఘిక వ్యవహారాలమండలి సూచించింది కూడాఇదే. సమితిలో యీ విషయం పరిశీలనకు రాగలదు అని ఆయన అన్నారు.

ఇండియాలో ఇంగ్లీషును సహభాషగా కొనసాగించాలని నిర్ణయించబడినట్లు మరో ప్రశ్నకాయన జవాబు ఇచ్చారు.

శాస్త్రజ్ఞులకు హితవు

సింహళ శాస్త్రీయ ప్రగతి సంఘం సమావేశంలో యీ సాయంత్రము ప్రసంగిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ శేవలం ఆధారాలతో నమ్మడం కాకుండా బుజువుంవల్ల నమ్మగల జిజ్ఞాసామేధస్సును అలవరచుకోవాలని కోరారు. ఈ నాడు ప్రపంచం శాస్త్రీయప్రపంచమైపోతున్నది. దీన్ని నిర్లక్ష్యపరిచి లాభంలేదని శ్రీ నెహ్రూ అన్నారు. మానవజాతి మనుగడను గురించి శాస్త్రీయంగా పరిశీలించాల్సిన తరుణమిది. ప్రపంచంలో కొద్దిభాగం అధిక సంపత్తితో మిడిసి పడడం, అధిక భాగం దారిద్ర్య పీడతో బాధనొందడము ఇలా ఎంతో కాలం సాగజాలదు. పరిస్థితి ఎల్లప్పుడూ క్లిష్టతకు దారితీస్తున్నది. ఏదేశమైన కృషిచేసిన కొద్దీ అభివృద్ధి చెందుతుంది. ఇంత ప్రధాన పాత్ర వహిస్తున్న సైన్స్ కూడా మానవ సమాజపు నైతికాధ్యాత్మిక సమస్యల్ని పరిష్కరించ జాలక పోతున్నదని శ్రీ నెహ్రూ తన ఉపన్యాసంలో పేర్కొన్నారు.

ఆచార్యభావేను ప్రస్తావించి శ్రీ నెహ్రూ రాజకీయాలు-మతం పనిచేసే రోజులు పోయి సైన్స్-ఆధ్యాత్మికతల యుగం వచ్చిందని ఆయన అన్నారుగాని ఆధ్యాత్మికంగా ఎలా కృషి చేయాలో ఆయన తెలుపలేదన్నారు. ఏదో ఒక ఆధ్యాత్మిక ప్రభావం పని చేయనిదే నేటి శాస్త్రీయ ప్రగతివల్ల కూడా భవిష్యత్తు లేదనిపిస్తున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

మహాత్ముడే బ్రతికి ఉంటే-

అణ్వస్త్ర ప్రయోగాల్ని నిరోధించి ఉండేవారని రాజాజీ

లండన్, అక్టోబరు 15

ప్రపంచ అణ్వస్త్ర ప్రయోగాల విషయంలో కెనెడీ, కృశ్చేవ్‌లు విచిత్ర భాగస్వాములని వీరి భాగస్వామ్యంవల్ల మిగిలిన ప్రపంచమంతా ఎందుకు నష్టపడాలనీ నేడిక్కడ సి. ఎం.ఎ. భారత విద్యార్థుల యూనియన్ సమావేశంలో మాట్లాడుతూ గాంధీ శాంతిసంస్థ ప్రతినిధివర్గ నాయకుడు రాజాజీ అన్నారు.

ఈ అణ్వస్త్ర ప్రయోగాలమీద అపీలు చేయడానికి న్యాయస్థానమేదీ లేదు. ఉన్నట్లయితే కృశ్చేవ్, కెనెడీలే న్యాయమూర్తులుగా ఉంటే బాగుంటుంది అని కూడా రాజాజీ ప్రస్తావించారు.

ఈనాడు మహాత్మా గాంధీ జీవించిఉంటే యీ అణ్వస్త్ర ప్రయోగాల్ని నిరోధించి ఉండేవారని రాజాజీ అన్నారు.

లండన్ తమిళసంఘంవారు రాజాజీ ప్రతినిధివర్గ సభ్యులకు విందు చేశారు.

ప్రభుత్వ రవాణా సంస్థల ప్రతినిధుల సమావేశం

న్యూఢిల్లీ, అక్టో 15

మహాబలేశ్వర్‌లో యీ నెల 11, 12, తేదీలలో జరిగిన ప్రభుత్వరవాణా సంస్థల ప్రతినిధుల దళము సమావేశం ఆ సంస్థలకు ఒక కేంద్ర సంఘాన్ని నియమించే ప్రతిపాదనను ఆమోదించింది. ప్రభుత్వ రవాణా సంస్థలకు ఒకే నిర్వహణ పద్ధతులు ఉండేటట్లు చూడడం, ప్రయాణికుల సౌకర్యాలను పెంపొందించడం, అత్యవసర సరఫరాలను యేర్పాటుచేయడంద్వారా వాటి నిర్వహణ వ్యయాన్ని తగ్గించడం-యివే ఈ కేంద్రసంఘంబాధ్యతలు.

కేంద్ర రవాణా శాఖ కార్యదర్శి, శ్రీ కె. వెంకటేశ్వర అయ్యర్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఇప్పుడు అమలులోవున్న ఎక్కాంటింగు పద్ధతులనూ, నిర్వహణ నివేదికఫారాలను పరిశీలించడానికి ఈ సమావేశం ఒక పరిశీలక బృందాన్ని నియమించింది.

బ్రిటన్‌లో భారతీయ హాకీజట్టు మొదటి విజయం

లండన్, అక్టో 15

హెల్లో రాయల్ వైమానిక దళం కేంద్రంలో ఎయిర్ మార్షల్ సర్ అల్ ఫ్రెడ్ ఎర్లి వాయుకత్వంలోని బ్రిటిష్‌హాకీ జట్టును భారత వైమానికదళం హాకీజట్టు 7 గోల్స్‌తో ఓడించినది నిన్న. బ్రిటన్‌లో భారత హాకీజట్టు తొలి విజయం ఇది. రాయల్ వైమానికదళం ఆహ్వానంపై భారత హాకీజట్టు బ్రిటన్‌లో 15 రోజులు పర్యటిస్తున్న సంగతి తెలిసినదే.

భారత వైమానికదళం తాలూకు హాకీజట్టు మొదటి అరగంటలో మూడుగోల్స్, రెండవ అరగంటలో నాలుగుగోల్స్ చేశారు.

భారతజట్టు కెప్టెన్ స్క్వాడ్రన్ లీడర్ ఎ. ఎస్. బక్షీ చాలా ప్రశంసనీయంగా ఆడారు. ఫార్వర్డు లందరికీ బంతు అందించి ఇంగ్లీష్ ఆటగాండ్రు ఆటలూ ఎక్కిరాకుండా చేశారు

నిన్న గాన్‌పోర్టులో రాయల్ నౌకాదళం తాలూకు జట్టులోనూ, 17వఆర్డర్ పాట్‌లో బ్రిటిష్ వైమానిక దళంతాలూకు జట్టులోనూ. అక్టోబరు 20 హెన్‌లో లోతిపిధదళాలతాలూకు జట్టులోనూ. అక్టో 21న బిల్లిషాల్‌లో ఇంగ్లీష్‌హాకీ అసోసియేషన్ (10) లోను భారత జట్టు పోటీ ఆటలు ఆడింది.

చనిపోయిన కార్మికుల కుటుంబాలకు సహాయం

విద్యుచ్ఛక్తి శాఖ సిబ్బంది యూనియన్ చే ఇప్పటికి 18 వేలు జారీ

హైదరాబాద్, అక్టో 15

విద్యుచ్ఛక్తి శాఖలో పనిచేస్తూ చనిపోయిన కార్మికునికి వామినీ శ్రీమతి వెంకటమ్మకు యీనెల 18న కార్మికుల పరస్పర సహాయక నిధి నుండి వెయ్యిరూపాయలు ఇచ్చారు. విద్యుచ్ఛక్తిశాఖ కార్మికుల యూనియను సర్వసభ్య సమావేశములో యూనియను ఉపాధ్యక్షుడు ఎం. వి. భాదర్ శ్రీమతి వెంకటమ్మకు సహాయ ధనం అందజేస్తూ యిప్పటి వరకూ చనిపోయిన కార్మికుల కుటుంబాల సహాయానికయి యూనియను వారు 48 వేలు యిచ్చారని ప్రకటించాడు.

కార్మిక కుటుంబాల సహాయార్థం యీ నిధి అధికంగా అభివృద్ధి కావాలని అతడు విజ్ఞప్తి చేశాడు.

చైనీయులతో పోరాడు సైనికులకు బహుమతులు

సేకరించుటకు కేరళ యూత్ కాంగ్రెసు నిర్ణయం

ఎర్నాకులం అక్టో 15

సరిహద్దుపై చైనీయులతో పోరాడుచున్న భారతీయ సైనికులకు బహుమతుల రూపంలో అందేందుకై వస్తువులను సేకరించుటకు కేరళ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ కార్యనిర్వాహకవర్గం నిర్ణయించిందని యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గతరాత్రి యిచట తెలిపారు.

భారత-చైనా సరిహద్దు అనుమానాస్పదంగా యుందని భారతకమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి అభిప్రాయం వెలిబుచ్చుటను గూడ యీయన విమర్శించాడు.

ఎత్తిపోతల జలపాతం

రాష్ట్రమంత్రి శ్రీ పి. వి. సందర్శన

వల్లగొండ, అక్టోబర్ 15

రాష్ట్ర సమాచార న్యాయశాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు యీనెల 11న హాగార్లు నసాగర్‌కు 11 మైళ్ళ దూరంలోఉన్న ఎత్తిపోతల జలపాతల జలపాతం ప్రాంతాన్ని సందర్శించారు. ఈ ప్రాంతాన్ని యాత్రికేంద్రంగాఅభివృద్ధిచేయుటకై అక్కడ వున్న అవకాశాలను పరిశీలించుటకై ఆయన అక్కడికివెళ్ళారని భావించబడుచున్నది. విడిటర్ల కొరకు ఎత్తిపోతల జలపాతంవద్ద ఒక రెస్టుహౌస్ కూడ నిర్మించబడి వున్నది.

అదనపు శిస్తు చట్టానికి వ్యతిరేకంగా సత్యాగ్రహం

రాష్ట్ర వ్యవసాయ కార్మిక సమ్మేళనం పిలుపు

విజయవాడ, అక్టోబర్ 15

గత శనివారం యిచట జరిగిన రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ సమ్మేళనం రాష్ట్రప్రభుత్వం తమ సమస్యలను తీర్చకున్న శాంతియుత సత్యాగ్రహాన్ని ఆరంభించాలని కార్మికులకు బీదరైతులకు పిలుపునిచ్చింది

వ్యవసాయకార్మికులు, బీదరైతులు ప్రస్తుతం సాగుచేయుచున్న బంజరు భూములకు పట్టాలీయాలని ఒక తీర్మానంలో కోరనయినది.

సంఘాధ్యక్షుడు శ్రీ గుంటూరు భావనయ్య అధ్యక్షత వహించిన యీ సమ్మేళనంలో రాష్ట్ర వివిధ భాగాల నుండి 180 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. సమ్మేళనంలో ప్రతిపక్షనాయకుడు శ్రీపి సుందరయ్య, పలువురు శాసన సభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు ఉపన్యసించారు.

ఈమధ్య రాష్ట్ర శాసనసభ ఆమోదించిన అదనపు భూమిశిస్తు చట్టాన్ని ఉపసంహరించాలని మరో తీర్మానము ద్వారా అభ్యర్థించనయినది. చట్టాన్ని ఉపసంహరించకపోతే శాంతియుత సత్యాగ్రహం జరుపాలని రైతులకు పిలుపు యీయబడింది.

అదనపు శిస్తుచట్టము, బంజరు భూముల పంపకం సమస్యలపై సత్యాగ్రహోద్యమాన్ని ఆరంభించుటకు అఖిలపక్ష కార్యాసమితి పిలుపునీయాలని, వ్యవసాయ కార్మికులు తప్పక ఉద్యమాన్ని బలపరుస్తారని ఇంకొక తీర్మానంద్వారా కోరనయినది.

సమ్మేళనంలో శ్రీ పి.సుందరయ్య ఉపన్యసిస్తూ ప్రభుత్వ విధానాలు రైతులు, వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలకు నష్టకరంగా యున్నవని శమక సత్యాగ్రహంద్వారా తమ ప్రయోజనాలను సాధించాలని కోరారు.

ఆలిండియా వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్

ఫెడరల్ కార్యవర్గ సమావేశాలకై నగరానికి వచ్చి ఉన్న ప్రతినిధులకు 15వ తేదీ మధ్యాహ్నం వైద్యమంత్రి శ్రీ శివరామ ప్రసాద్ జాజ్లిహాలులో విందుచేశారు. రాష్ట్రపతి విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు బేగంపేటలోని తమ గృహములో దిన్నర్ చేశారు.

నేపాల్‌లో భారత వ్యతిరేక ప్రదర్శనలు

మానుకోవాల్సిందిగా పౌర సంఘానికి ప్రభుత్వ విజ్ఞప్తి

ఖట్మండు, అక్టో 15

రేపు జరుపదలచిన భారత వ్యతిరేక ప్రదర్శనలను మానుకోవాల్సిందిగా పౌరసంఘాన్ని నేపాల్ ప్రభుత్వం కోరింది. ప్రదర్శనలు జరిపినట్లయితే కొన్ని దుష్టశక్తులు దుస్సంఘటనలను కల్పించ వచ్చని అందువల్ల పొరుగు చైనా నేపాల్ సైనికుల ప్రతిష్ఠకుభంగం కలుగుతుందని నేడు ఉదయం జారీ చేయబడిన ప్రకటనలో పేర్కొనబడింది.

రామకృష్ణా మిషన్ కేంద్రాల సేవ

ప్రధాని శ్రీ నెహ్రూ ప్రశంస

కొలంబో, అక్టో 15

విద్యా ఆరోగ్య రంగాలలో భారత దేశముందువా ఇతర దేశాలలోనూ రామకృష్ణా మిషన్ కేంద్రాలుచేస్తున్న కృషిని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ప్రశంసించారు.

ఇక్కడాయన రామకృష్ణా మిషన్ అంతర్జాతీయ సాంస్కృతిక కేంద్రానికి నేడు ప్రారంభోత్సవం జరిపారు. 1959 జూన్‌లో సింహళానికి వచ్చినప్పుడు అప్పటి భారత రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ యీ కేంద్రానికి శంకుస్థాపన చేసిఉన్నారు.

స్వామి ప్రేమాత్మానంద స్వాగతం చెప్పారు.

విజయవాడ సహకార బ్యాంకునకు గ్యారంటీ

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైద్రాబాదు, అక్టో 15

విజయవాడలోని రాష్ట్ర సహకార బ్యాంకునకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యిచ్చు రు. 100 లక్షలకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటినిచ్చుటకు నిర్ణయించింది. 1962-63లో వ్యవసాయదారులకు రసాయనిక యెరువులను పంపిణీ చేయుటకు కావాల్సిన ఆర్థిక సహాయానికి యీ ఋణం అవసరముంది.

హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్సుకు హైదరాబాదు స్టేట్ బ్యాంకు యివ్వగల రు. 85 లక్షలకు గూడ ప్రభుత్వం గ్యారంటీ నిస్తుంది.

మీనన్-శాస్త్రి చర్చలు

న్యూఢిల్లీ, అక్టో 15

భారత రక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ నేటి సాయంత్రం కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రిని కలిశారు. ఇరువురూ నేపాల్లో ప్రస్తుత పరిస్థితిని సమీక్షిస్తూ చర్చలు జరిపినట్లు భావించబడుచున్నది.

సమితి 110వ సభ్య రాజ్యం

ఉగాండా దరఖాస్తుకు భద్రతామండలి సిఫార్సు

న్యూయార్క్, అక్టో 15

ఈనెల 9వ తేదీనవే స్వాతంత్ర్యం పొందిన ఉగాండా ఐక్యరాజ్య సమితి సభ్యత్వంకోసం పెట్టుకున్న దరఖాస్తును నేడు భద్రతా మండలి పరిశీలించి సిఫార్సు చేసింది.

సమితి 110వ సభ్యరాజ్యంగా ఉగాండాను చేర్చుకోడానికి అక్టోబరు 25వ సమితి నిర్ణయించగలదని తెలుస్తున్నది.

న్యూఢిల్లీకి ఇరాక్ చమురుశాఖ మంత్రి రాక

న్యూఢిల్లీ, అక్టో 15

ఇరాక్ చమురుశాఖ మంత్రి మహమద్ సాల్మన్ నిన్న న్యూఢిల్లీ చేరుకున్నప్పుడు ఆయనకు పాలం విమానాశ్రయంలో కేంద్రమంత్రి శ్రీ మాలవీయ ఘనమైన స్వాగతం యిచ్చారు. ఆయన ఇండియాలో 7 రోజులు పర్యటిస్తారు.

రాజధానికి చేరుకోగానే శ్రీ సాల్మన్ రాజఘాట్ వెళ్ళి మహాత్మా గాంధీ సమాధిపై పుష్పమాల వేశారు.

జాతీయైక్యతే నేటి ప్రధానావసరం

సరిహద్దుల్లో ప్రమాదం ముంచుకొస్తుంటే స్వల్పభేదాలతో సతమతంకాజాలమని శ్రీసంజీవరెడ్డి

హైద్రాబాద్, అక్టో 15

జాతీయ సమైక్యతాసమైక్యధారణోద్యమాన్ని వేడుక విహారంగసభలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఐదువేలమంది శపథంపై సంతకాలుచేశారు.

ఉత్తర దక్షిణ దేశాల కూడలి ప్రాంతంగా హైద్రాబాద్ భిన్నభాషా వర్గాలు, భిన్నమత వర్గాలమధ్య సమైక్యతా సాధనకు అనువైన కేంద్రమని శ్రీ సంజీవరెడ్డి తమ ప్రసంగములో పేర్కొన్నారు. ఉత్తర సరిహద్దుల్లో భారతదేశం ఘోర ప్రమాదాన్ని ఎదుర్కొనవలసి వస్తున్న యీతరుణంలో అతి స్వల్పమైన ప్రాంతీయ మతదృక్పథాలతో విభేదాలను పాటిస్తూకూర్చోజాలమని యీనాడు ఇండియాకు ఐకమత్యమే ప్రధానావసరమని శ్రీసంజీవ రెడ్డి ఉద్ఘోషించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రములోని రెండు ప్రధాన భాషలయిన తెలుగు, ఉర్దూలకు సమాన స్థానమిచ్చి భాషా సమైక్యతను పాటించిందని ఆయన ప్రస్తావించారు.

నగరంలో ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంస్థ మత భేదాల్ని రెచ్చగొట్టజూచిందిగాని జనరల్ ఎన్నికలలోను, మున్సిపల్ ఎన్నికలలోనూ కూడా దాని అభ్యర్థుల్ని ప్రజలు ఓడించి సరయిన జవాబు చెప్పారని ముఖ్యమంత్రి తెలిపారు.

శాసనసభ్యుడు ఎం. ఎం. హాషిం. బి.ఎస్.టి.యు.పి. ప్రముఖులు శ్రీ టి. గోవిందసింగ్ కూడా ప్రసంగించారు.

కేంద్ర ఎక్సైజు కలెక్టరు ఉద్యోగంనుంచి బర్తరఫ్

న్యూఢిల్లీ, అక్టో 15

అవినీతి చేరలకుగాను డిపార్టుమెంటు ద్వారా జరిగిన విచారణ ఫలితంగా ఒక కేంద్ర ఎక్సైజు కలెక్టరును ఉద్యోగమునుంచిబర్తరఫ్ చేశారు. ఆయన ఇంతకుపూర్వం కష్టమ్సు, కేంద్ర ఎక్సైజుశాఖ, తణిఖీవిభాగం డిప్యూటీ డైరెక్టరుగా నియమితులయ్యారు.

తెలిసిన ఆదాయ మార్గాలద్వారా వచ్చిన ఆదాయానికి మించిన ఆస్తులు ఆయన స్వాధీనంలో ఉన్నట్లూ, ఆయన చట్టాన్యాయాలకు పాల్పడినట్లూ, తనకు అధికారిణ్యా లావాదేవీలు ఉన్న వ్యక్తుల వద్ద నుంచి సొమ్ము రెట్లించకుండా లేదా సరిగా చల్లించకుండా కొన్ని వస్తువులు కొన్నట్లు, తప్పుడు రసీదులు చూపి ఇంటిఅద్దె అలవెన్సు క్లెయిము చేసినట్లు కనుగొనబడింది.

కెన్యా పర్యటనకై సర్దార్ హుకుంసింగ్ నైరోబి చేరిక

నైరోబి, అక్టో 15

భారత లోకసభాపతి సర్దార్ హుకుంసింగ్ 9 రోజుల సుహృద్భావ పర్యటనానంతరం నిన్న యిచటికి వచ్చారు.

విమానకేంద్రంలో ఆయన విలేఖరులతో ముచ్చటిస్తూ భారత-చైనా సరిహద్దు వివాదంలో యావద్భారత దేశం ప్రధాని శ్రీ నెహ్రూకు అండగా యుందని తెలిపారు.

రాజ్య సభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి పద్మాథోలెట్ అల్వా, లోకసభాకార్యదర్శి శ్రీ యం. యన్. కౌల్ గూడా సర్దార్ జీతో పాటు యిచటికి వచ్చారు. వీరు కెన్యా గవర్నరును కలిసిన తర్వాత లాగోస్‌లో కామన్వెల్తు పార్లమెంటు అసోసియేషను కాన్ఫరెన్సులో పాల్గొంటారు.

విమాన ప్రమాదంలో పైలెట్ ఆఫీసర్ మృతి

న్యూఢిల్లీ అక్టో 15

నిన్న తేజపూర్ వద్ద జరిగిన ఒక విమాన ప్రమాదంలో పైలెట్ ఆఫీసర్ గిడియన్ మరణించాడు.

నౌకాదళ వైద్య సర్వీసులకు కొత్తడైరెక్టరు

న్యూఢిల్లీ, అక్టో 15

సర్జన్-కమడోర్ ఎ. కె. దేశ్‌పాండే సర్జన్ కమడోర్ యస్. యం. కాసు నౌకాదళ వైద్య సర్వీసుల డైరెక్టరుగా పదవీస్వీకారం చేశారు. అందటి నెంలో ఆయనను రాష్ట్రపతికి గౌరవ సర్జన్‌గా కూడా నియమించి ఉన్నారు.

ఎగుమతి పంచదారకై వినియోగించు చెరుకుపై సెస్సు

మినహాయించుటకు ప్రభుత్వ నిర్ణయం

హైద్రాబాదు అక్టో 15

ఎగుమతి కొరకు ఉత్పత్తియయిన పంచదారకై వినియోగించబడు చెరుకుపై సెస్సును మినహాయించుటకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడిచట నిర్ణయించింది

ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ నుండి 5,687 టన్నుల పంచదారను ఎగుమతి చేయుటకు కోటా కేటాయించబడింది. సెస్సు మినహాయింపువల్ల ప్రభుత్వానికి రావాల్సిన రు. 3 లక్షల నష్టంకలుగుతుంది. ప్రస్తుతం యెగుమతి చాయలకు కొంత నష్టంకలుగుచున్నందున పైనిర్ణయం చేయబడింది.

వైద్య. ఇంజనీరింగ్, అటవీశాఖ ఆల్ ఇండియా సర్వీసుల యేర్పాటు విషయమై మంత్రిమండలి నేడుజరిపిన పూర్ణ చర్చపరిచింది.

ఒళ్ళు కాలి మృతి

హైదరాబాద్, అక్టో 15

ఒక రిటైర్డు పోలీసు సూపరింటెండెంట్ భార్య వహీదున్నిసా బేగం (70) ఒళ్ళు కాలిన గాయాలతో నేడు ఉస్మానియా ఆసుపత్రిలో మరణించింది. ఆమె స్టవ్ వెలిగిస్తుండగా చీర అంటుకొని ప్రమాదం తటస్థించిందని తెలుస్తున్నది.

ఇండియా - జాంజిబార్ వాణిజ్యం

న్యూఢిల్లీ, అక్టో 15

అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాల మంత్రి శ్రీ మహాభాయ్ పాటా జాంజిబార్ ప్రభుత్వ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ షేక్ జుమా అలీ ఈ వేళ ఇక్కడ కలుసుకొని భారత జాంజిబార్ దేశాలమధ్య వాణిజ్య విస్తరణకు సంబంధించిన వివిధ సమస్యలనుగురించి చర్చించారు. జాంజిబార్ వ్యవసాయశాఖ మంత్రి వెంట జాంజిబార్‌లోని లవంగ తోటల సంఘం జనరల్ మేనేజరు శ్రీ డబ్ల్యు. బి. విల్లెమ్స్ కూడా ఉన్నారు.

శ్రీ మహాభాయ్ పాటో సంభాషణలు జరిపిన అనంతరం శ్రీ షేక్ జుమా అలీ భారత ప్రభుత్వ వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వశాఖ అధికారులతోనూ, ప్రభుత్వ వాణిజ్య సంస్థ అధికారులతోనూ చర్చలు జరిపారు. ఆయన ఈవేళ మధ్యాహ్నం ఢిల్లా పారిశ్రామిక వాడను సందర్శించారు.

1961 లో జాంజిబార్‌కు భారత దేశం నుంచి రూ. 84 కోట్ల విలువ మేరకు ఎగుమతులు జరిగాయి. ఆ సంవత్సరంలో జాంజిబార్ నుంచి భారతదేశానికి సుమారు రూ. 1.87 కోట్లు విలువచేసే సరుకులు దిగుమతి అయ్యాయి.

విభేదాలను విస్మరించి ప్రభుత్వాన్ని బలపరచండి

దేశప్రజలకు డా॥ రాధాకృష్ణన్ పిలుపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 15

చైనాతో విభేదమున్నంత వరకు దేశప్రజలంతా ఐక్యంగా మెలగాలని, రాజకీయ విభేదాలను, విస్మరించి జాతీయబాధ్యతను గుర్తించాలని, ప్రజలంతా ప్రభుత్వాన్ని బలపరచాలని, ప్రజలభీష్టంతో నేనుగూడా ఏకీభవించగలనని ప్రకటించుటకు సంతోషిస్తున్నానని డా॥ రాధాకృష్ణన్ చెప్పార

చంద్రపుర ప్రాజెక్టుకు అమెరికా సహాయం

చంద్రపుర, అక్టోబరు 15

శ్రీశైలానికు పశ్చిమాన 200 మైళ్ళ దూరంలో ఉన్న చంద్రపుర థర్మల్ పవర్ స్టేషన్‌ను దాని పక్కనున్న దుర్గాపూర్ వాసులకు పెద్దగా విస్తరించడానికి అవసరమైన ధనాన్ని అమెరికా ఇస్తుందనే ప్రకటన కొంతి వారాలలో వెలువడుతుందని ఇక్కడ సోమవారంనాడు రాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రేత్ ప్రకటించారు.

రాయబారి గాల్‌బ్రేత్ పూర్ వాసుల యంత్రాలయాన్ని, చంద్రపురలో జరుగుతున్న విద్యాదాన్ని విపులముగా చూచిన తరువాత, పైవిధముగా ప్రకటించారు. హిందుస్థాన్ స్టీల్ ఫ్యాక్టరీకోసం మెటలర్జికల్ కోక్సును శుద్ధిచేసే దుర్గాపూర్ వాసులకు మంచి చంద్రపుర పవర్ స్టేషన్‌కు చవకబారు కొక్కు సప్లయి చేస్తారు. అమెరికా ప్రభుత్వం ఎక్స్‌పోర్టు—ఇంపోర్టు బ్యాంకు ద్వారా ఇచ్చిన 49 లక్షల డాలర్ల విదేశీ మారక ధనంతో దుర్గాపూర్ వాసులకు పూర్తి చేశారు.

అమెరికా సహాయంతో ఇది విస్తరించబడినప్పుడు దుర్గా సామర్థ్యం పాలుకు 80 లక్షల టన్నుల నుంచి 60 లక్షల టన్నులకు పెరుగుతుంది. ఈ విధంగా దీనిని పెద్దది చేయడానికి కొలకల డాలర్లు అదనముగా వ్యయం చేయాలని అంచనా వేశారు.

ఇండియాలో కొక్కు శుద్ధి కార్యాలన్నీ పూర్తిగా యంత్రాలతో జరిగే మొట్టమొదటి ఫ్యాక్టరీ ఇదే. ప్రస్తుతం దానిలో పాలిపా 24 లక్షల టన్నుల కొక్కు శుద్ధి అవుతున్నది. చంద్రపుర పవర్ ప్రాజెక్టుకు ప్రస్తుతం. ఒక్కొక్కటి 125,000 కిలోవాట్ల శక్తిని ఉత్పత్తిచేసే రెండు జనరేటర్లు. వాటికి సంబంధించిన బాయిలర్లు మొదలైనవి కావాలి.

ఆసియాలో ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి చేసే థర్మల్ స్టేషన్లలోకెల్లా పెద్దదైన చంద్రపుర ప్రాజెక్టుకు అయే మొత్తం ధనాన్ని అమెరికా ప్రభుత్వం ఇస్తున్నది అందుకు అమెరికా మూడు కోట్ల డాలర్ల (14.8 కోట్ల రూపాయలు) అప్పు ఇస్తున్నది. అమెరికన్ పబ్లిక్ లా 480 ప్రకారం ఇండియాకు ధాన్యాలు అమ్మగా వచ్చినధనంనుంచి 80.5 కోట్ల రూపాయల అప్పు ఇస్తున్నారు. ఈ రెండు అప్పులను కూడా అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థనుంచి ఇస్తున్నారు. చంద్రపుర స్టేషన్‌ను విస్తరించడానికి 125,000 కిలోవాట్ల శక్తిని ఉత్పత్తిచేసే మరొక జనరేటరును నిర్మించాలి. అందుకు విదేశీ మారక ద్రవ్యంగా మరొక 160 లక్షల డాలర్ల అప్పుకావాలి.

చంద్రపురలో నిర్మించబడుతున్న ఆరు అంతస్థుల టవర్లు అంతస్థుల టవర్లు అద్భుతమైనవని రాయబారి గాల్‌బ్రేత్ అక్కడ పనిచేస్తున్న వారితో మాట్లాడుతూ అన్నారు. ఆయన ఉపన్యాసం వినడానికి వేలాదైన కార్మికులు, ఆయన 100 అడుగుల ఎత్తున నిర్మించిన వ్యాసారెండవ అంతస్థువరకు ఎక్కడం చూచి ఆశ్చర్యపోయారు.

భూమిశిస్తు హెచ్చింపు చట్టం క్రింద అదనపు పన్నులు

సమాళ్ళ కార్యక్రమం నిలుపుదల చేయాలని శ్రీయం. రాంగోపాల్ రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టో 15

భూమిశిస్తు హెచ్చింపు చట్టంక్రింద జరుగనున్న అదనపు పన్నుల వసూళ్ళను ప్రభుత్వం నిలుపుదల చేయనిచో కరీంనగర్ జిల్లాలోని రైతులు అనేక యిబ్బందులకు గురిఅవుతారన్న అభిప్రాయాన్ని శ్రీ రాంగోపాల్ రెడ్డి తమ ప్రకటనలో వ్యక్తంచేశారు.

పంటలు దెబ్బతినియున్న తరుణంలో రెవెన్యూ అధికారులు రైతులవద్ద తక్కువీయబడాలు, అన్ని కాపులకు చెందిన బకాయిలు వసూలు చేయటం జరిగిందని శ్రీ రాంగోపాల్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవలవర్షాధిక్య అతివృష్టివల్ల అన్ని రకాల పంటలు (మొగాడి మెట్టపైరులు) పూర్తిగా దెబ్బతినిపోయాయని యీ కారణాన రైతులు వ్యవసాయ అవసరాలకు సొమ్ముపనుకూర్చుకొనుటకే ప్రయాస పడుతున్నారని ఆయన తెలియచేశారు. అదనపు పన్నుల వసూళ్ళను నిలుపుదలచేస్తూ రైతులకు యితోధికంగా సహాయం చేయవలసిందని శ్రీ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అంతర్ విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పోటీ డ్రా

విశాఖపట్నం, అక్టో 15

అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ ఫెడరేషన్ పోటీ జాదవ్‌పూర్, మైసూర్ విశ్వవిద్యాలయాల జట్టుల మధ్య నిన్న ఇక్కడ డ్రాగా ముగిసింది. రెండుజట్టులు చెరి ఒకటి గోల్స్ చేశాయి.

శుభ్రపుత్ వ: ఆశ్వయుజ బహుళ తదియ ఉ 7-30 వరకు తెల్లవారి తె 4-52 కృత్తిక ప 8-51 ఉ శే వ 3-24 వరకు (శాలివాహన శకము: 84-7-1884) 16-10-1962 మంగళవారము

> "నాపుడు నల్ల నగుచు నర్దేందుడు కరుణించి ముసల దేవతలను సంభావింప భాగరల్పన గావించిరి వారలా జగత్ప్రభువుకున్."
>
> —భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

16 అక్టోబర్ 1962

మంగళవారము

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల సమావేశము

—[0]—

క్రొత్తఢిల్లీలో విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల సమావేశము జరిగినది. ఈ సమావేశములో ఉన్నత విద్యకు సంబంధించిన కొన్ని విషయాలపై చర్చలు జరిగి నిర్ణయాలు చేయబడినవి. వీటిలో యిందుకు సంబంధించిన వివరాలు ప్రకటితమైనవి. ఒక విద్యార్థి తన మొదటి డిగ్రీ తీసుకొనడానికి చేయవలసిన విద్యాభ్యాసము యొక్క కాలపరిమితి పదునైదు సంవత్సరాలుగా నుండవలెనని యీ సమావేశములో నిర్ణయించబడినది. విద్యావిధానాన్ని సక్రమముగా రూపొందించుట వలనను, విద్యార్థుల ప్రవేశమునుగూర్చి సరియైన జాగ్రత్త తీసుకొనుట వలనను బోధనకు కావలసిన ఉత్తమ సౌకర్యాలను కలుగజేయుట వలనను విద్యార్థులలో యెక్కువ సంఖ్య ఉత్తీర్ణులగుటకు అవకాశముకల్పించవచ్చునని యీ సమావేశము నిర్ణయించినది.

ఈవాడు విద్యా ప్రమాణాలనుగూర్చి దేశములో సర్వత్రా తీవ్రమైన అసంతృప్తి యేర్పడియున్నది. విద్యాధిక యువకుల అజ్ఞానమును గూర్చి మన పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లు పదేపదే ప్రకటనలు కావించుచున్న వి. కాని యీ విషయము విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల సమావేశములో ప్రాధాన్యము వహించినట్లు కానరాదు; సకాలములో విద్యా ప్రమాణాలను అభివృద్ధి గావించని యెడల యీ తరమునకేగాక భావితరములకుగూడ అపారమైన హాని కలుగగలదు. విద్యాప్రమాణాల అభివృద్ధిసమస్యకేవలము ఉన్నత విద్యకు మాత్రమే పరిమితము కాజాలదు; సెకండరీ, ప్రైమరీ దశలలోగూడ యీ సమస్యకు అధిక ప్రాధాన్యత నీయవలసియుండును. అందుచేత విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులతో పాటు వివిధ రాష్ట్రాల విద్యాశాఖ డైరెక్టర్లుగూడ సమావేశమై విద్యాప్రమాణాల అభివృద్ధికి తీసుకొనవలసిన చర్యలను నిర్ణయించి అమలు చేయవలసియుండును.

భాషాసమస్యనుగూడ యీ సారి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు చర్చించి కొన్ని నిర్ణయాలను చేసినారు. దేశభాషలలో ఉన్నత విద్యాబోధన జరుగుట మన పరమ లక్ష్యమనియు, హిందీ-ఇంగ్లీషు భాషలు వివిధ ప్రదేశాల విద్యా సంస్థలమధ్య, విద్యార్థులమధ్య సంబంధ భాషలుగా నుండవలెనని యీ సమావేశములో నిర్ణయించబడినది. అయితే దేశభాషలలో ఉన్నత విద్యాబోధన యెప్పటి నుండి జరుగవలెను అన్నప్రశ్నకు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు యేమియు సమాధానము నిచ్చినట్లు కనబడదు. దేశభాషలలో విద్యాబోధన యెప్పటినుండి ప్రారంభించవలెను ప్రశ్నకు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల సమావేశము యేమియు సమాధానము నీయక మౌనము వహించినది. ఇంగ్లీషునుండి దేశభాషలకు మార్పు యెప్పుడు జరుగవలెను, యెన్ని దశలలో జరుగవలెను యేపద్ధతి ప్రకారము జరుగవలెను అను ప్రశ్నలకు యీ సమావేశము యేవిధమైన సమాధానాలను యీయలేదు. అన్ని దేశభాషలలో ఆధునిక విజ్ఞానాది విషయాలకు సంబంధించిన పాఠ్య గ్రంథాలలో ఉపయోగించు పారిభాషిక శబ్దజాలము ఒకే విధమైనదిగా నుండవలెను. ఇటువంటి శబ్దజాలమును ఇప్పటి వరకు రూపొందించినట్లు కానరాదు. దేశభాషలలో ఉన్నత విద్యాభ్యాసానికి అవసరమైన పాఠ్యగ్రంథాలు యీనాడులేవు. ఈ పాఠ్యగ్రంథాలను సిద్ధము చేయించుట అన్నిటికన్న ముఖ్యమైన కర్తవ్యము. పాఠ్యగ్రంథాలు సిద్ధము కానంతవరకు దేశభాషలలో ఉన్నత విద్యాబోధన ఆచరణ సాధ్యము కాజాలదు. అందుచేత దేశభాషలలో ఉన్నత విద్యాభ్యాసానికి కావలసిన సాధన సామగ్రిని మొట్టమొదట సమకూర్చుకొనవలసియుండును. ఈ బాధ్యతను విశ్వవిద్యాలయాలు స్వీకరించవలసియుండును. దేశభాషలలో ఉన్నత విద్యాబోధన జరుగవలెనను ఆశయముతో యెవరికిని అభిప్రాయభేదము ఉండజాలదు. కాని అవసరమైన సాధన సామగ్రి లేనప్పుడు తొందరపడి ముందుజ వేయుట వివేకవంతము కాజాలదు. తొందరపాటువలన విద్యారంగములో అరాజకత్వము వ్యాపించు ప్రమాదము కలదు. ఏమయినప్పటికిని యీ విషయములో తుది నిర్ణయము గావించవలసిన వారు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులే. సాధక బాధకాలను గుర్తించి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు సకాలములో సరియైన నిర్ణయాలు గావించగలరని మేము విశ్వసించుచున్నాము.

ఐక్యరాజ్యసమితి సమావేశం

జెనీవాకు మార్పు ప్రతిపాదన ప్రస్తుతానికిలేదని సమితి ప్రతినిధి వెల్లడి

న్యూయార్కు, అక్టో 15

ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సమావేశాన్ని జెనీవాకు మార్చు ప్రతిపాదనలు ప్రస్తుతానికి లేవని నిన్న ఒక సమితి ప్రతినిధి తెలిపాడు. సమావేశాన్ని 1965 లో జెనీవాకు మార్చుటకు అవకాశాలున్నవేమో సమితి పరిశీలిస్తున్నదని పత్రికలందు ప్రచురితమయిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ ఆయన పైవిధంగా చెప్పాడు. వచ్చే మూడేండ్లలో సమావేశస్థలాన్ని మార్చు ప్రతిపాదనేదీ పరిశీలనలో లేదని ఆయన తెలిపాడు. కాని అట్టి ప్రతిపాదన ఏదయినా అందినచో మెజారిటీకు నిరాకరించాడు.

ప్రైమరీ, సెకండరీ టీచర్ల జీవనస్థాయి

పరిశీలించవలసిన అవసరమున్నదని శ్రీ యు.ఎన్. ధేబర్ ఉద్ఘాటన

కటక్, అక్టో 15

ధరల పెరుగుదల దృష్ట్యా ప్రైమరీ సెకండరీ స్కూళ్ళ ఉపాధ్యాయుల జీవనస్థాయిని పరిశీలించవలసిన అవసరమెంతైనా ఉన్నదన్న అభిప్రాయాన్ని శ్రీ యు.ఎన్. ధేబర్ నేడు యిక్కడ వ్యక్తంచేశారు.

అఖిలభారత సెకండరీ విద్యామహాసభను శ్రీ ధేబర్ నేడిక్కడ ప్రారంభిస్తూ సెకండరీ స్కూలులో పనిచేయు ఉపాధ్యాయుని దామాపాతీకం 1950-51 లో రూ. 65.5లు ఉండేదనే 1959-60 వాటికి రూ. 109.5 కు పెంగిట్లు అంచనా వేయబడిందని చెప్పారు. సెకండరీ స్కూలు టీచరు దామాపాతీకం 28 శాతానికి పెరిగిందని ఆయన పేర్కొంటూ ఇదివరకు కన్నా ధరలు విపరీతంగా పెరిగిన కారణాన ఉత్తమ వర్గానికి చెందిన సెకండరీ స్కూలు టీచర్లు యిబ్బందులకు గురికావటం జరుగుతోందన్నారు. ప్రభుత్వేతర యాజమాన్యాన, ప్రభుత్వ అధీనంలోఉన్న సెకండరీ పాఠశాలల్లో పనిచేయు ఉపాధ్యాయుల జీతములు ఒకే మాదిరిగా ఉండేందుకు అవసరమయిన చర్యలు తీసుకోవలసియున్నాయని శ్రీ ధేబర్ చెప్పారు. ప్రైమరీ, సెకండరీ స్కూళ్ళ టీచర్ల జీవనస్థాయిని చెందిన సమస్యలు పరిశీలించవలసిన అవసరమున్నదని ఆయన తెలియచేశారు.

ఈ పరిశీలన పూర్తి అయిన మీదట సెకండరీ, ప్రైమరీ టీచర్లకు యితోధికంగా సహాయం జరుగుతుందని శ్రీ ధేబర్ చెప్పారు.

అమరవాణి ప్రచారక సమితి

మధ్య శ్రీ కాళీ కృష్ణాచార్యచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, అక్టోబర్ 14

సంస్కృత భాషప్రచారములోకి శేవడానికై యేర్పాటు చేయబడిన అమరవాణి ప్రచారక సమితికి రాష్ట్రప్రభుత్వ ఆస్థానకవి శ్రీ కాళీ కృష్ణాచార్య నిన్న సాయంత్రం యిక్కడ పీల్ ఖానాలో ప్రారంభోత్సవంచేశారు ఈ కార్యక్రమానికి యు.పి. మాజీ గవర్నర్ డా॥ బూర్గుల రామకృష్ణరావు అధ్యక్షత వహిస్తూ ప్రసంగించారు. ప్రాచీన భాషలలో ఒకటైన సంస్కృతాన్ని ప్రచారం చేయుటకై సంస్థను నెలకొల్పినందుకు తమహర్షాన్ని వెలిబుచ్చుతూ సంస్థ నిర్వాహకుల కృషిని ప్రస్తుతించారు.

శ్రీ కాళీ కృష్ణాచార్య తమప్రసంగంలో సంస్కృతభాషా పరిచయంవల్ల కలిగే ప్రయోజనాలను ప్రస్తావించారు రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్.ఎస్. గుప్త సంస్కృత భాషా ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు.

డా॥ కె. సత్యనారాయణ స్వామి నివేదికను సమర్పించారు. శ్రీయుతులు అర్యేంద్ర శర్మ, కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి ప్రభృతులు కూడ ఉపన్యసించారు. సభా ప్రారంభంలో రాష్ట్ర ప్రభుత్వ ఆస్థానకవి శ్రీ కాళీ కృష్ణాచార్యకు శ్రీ దాసేపల్లి పిచ్చయ్య పూర్ణకలశంతో స్వాగతమిచ్చారు.

అంతర్జాతీయ బ్యాంకు నూతనాధ్యక్షుడు

జార్జివుడ్ నియమింపబడేసూచన

వాషింగ్‌టన్, అక్టో 15

వచ్చే సంవత్సరం మేనెలలో పదవీ విరమణ చేయనున్న అంతర్జాతీయ బ్యాంకు అధ్యక్షుడు యుజీన్ బ్లాక్ స్థానానికి ఒక న్యూయార్క్ బ్యాంకర్ జార్జివుడ్ అనువాతనిని ప్రెసిడెంట్ కెన్నెడీ యొంపిక చేశాడని తెలియుచున్నది. అధికారులు మాత్రం ఈవిషయమై వివరించుటకు నిరాకరించారు.

అంతర్జాతీయ బ్యాంకు నిధులకు హెచ్చు పెట్టుబడిని పెట్టిన అమెరికా దేశమయినందున ఆ దేశ వ్యక్తియే సామాన్యంగా అధ్యక్ష పదవికి నియమింపబడుతాడు.

మలయా - పాక్ వాణిజ్యం

పెంపొందించుటకు రెండుదేశాల నాయకుల అంగీకారం

రావల్పిండి, అక్టో 15

మలయా - పాకిస్తాన్ దేశాలమధ్య వాణిజ్య అవకాశాలు పుష్కలమని, కమక వాణిజ్య సంబంధాలను విస్తృత పరచుకోవాలని పాక్ ప్రెసిడెంటు అయూబ్ ఖాన్, మలయా ప్రధానమంత్రి అబ్దుల్ రహమాన్ యే అభిప్రాయానికి వచ్చారు.

సరిహద్దు వివాద పరిష్కారానికి మంత్రుల స్థాయి చర్చ

భారత ప్రభుత్వం ప్రతిపాదించిందని పాక్ మంత్రి అంగీకారం

రావల్పిండి, అక్టో 15

తూర్పుపాకిస్తాన్ - భారత సరిహద్దు వివాదపరిష్కారానికి భారత ప్రభుత్వం మంత్రుల స్థాయిలో చర్చలను జరుపుటకు ఒక ప్రతిపాదన చేసిందని పాకిస్తాన్ కాబ్కాలిక విదేశీ యాంగ మంత్రి పహీదుజ్జమన్ నిన్న యిచట అంగీకరించాడు.

భారత ప్రభుత్వ ప్రతిపాదన మన హైకమిషనర్ మొన్న పాక్ ప్రభుత్వానికి తెలిపాడు. మొన్న సాయంత్రం పాక్ విదేశీ యాంగశాఖ యిట్టి ప్రతిపాదన తమకు రాలేదని తెలిపియుండెను.

ఆళ్ళగడ్డ తాలూకా గ్రామాలలో కలరాతీవ్రత

కర్నూలు, అక్టోబర్ 15

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డతాలూకాలోని చాగలమర్రి, పరవర గ్రామాలలో కలరావ్యాధి వ్యాపించి ఉధృతంగా కలదని ఆరోగ్యశాఖాధికార్లు తమ ప్రత్యేకసిబ్బందితో కలరావ్యాధి నివారణకు తగినచర్యలు తీసుకొంటున్నప్పటికీ కలరావల్ల చుట్టుప్రక్కల గ్రామప్రజలు చాగలమర్రికి కూలివనికి వ్యాపారాలకు రాలేకపోతున్నారని శాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. వి. శేషాద్రి తన ప్రకటనలో పేర్కొన్నారు.

ముఖ్యముగా ఈ వ్యాధి నిర్మూలనకయి వంచాయతీలోర్డు ప్రజలు కూడా పాయశక్తులా కృషిచేయాలన్నారు. పరిశీలనకనిపించిన చాగలమర్రిలో రెండుమండి నలుగురికి వ్యాధి వస్తున్నది. ఈవ్యాధివల్ల దసరాఉత్సవాలు సక్రమంగా జరుగలేదు. (స్వ. వి.)

రాష్ట్ర సంక్షేమనిధి తొలిబహుమానం

శ్రీ బి. జయరామరెడ్డికి బహూకరణ

నిజామాబాదు, అక్టో 15

ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి యొక్క ప్రథమ బహుమతి ఈ సంవత్సరము ఉపాధ్యాయుడయిన శ్రీ బి. జయరామిరెడ్డికి లభించింది ఐదు మతి వచ్చిన యస్ బాషిదర్ కానుకు ఐదులుగా సమానమయిన డబ్బును ఇవ్వవలసిందిగా శ్రీ రెడ్డిగారికు రు.1400/- బ్యాంక్ డ్రాఫ్టు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గారిద్వారా ఇవ్వవలసిందిగా నిర్ణయించబడింది. ఈ నెల 14వ తేదీన పర్షాల సమక్షంలో అబ్యాంక్ డ్రాఫ్ట్ శ్రీ రెడ్డికి యివ్వబడినది.

శ్రీ రెడ్డి నిజామాబాదు జిల్లాకు చెందిన వంటఖుర్దు గ్రామంలో 1932 జూలై 1వ తేదీన జన్మించాడు. గుంటూరుజిల్లా చేబ్రోలు లోని యస్. యస్. ఉన్నతపాఠశాలయందు 1958 సంవత్సరమున ఎస్. ఎస్. ఎల్. సి. లో ఉత్తీర్ణుడై 1955 నుండి ఉపాధ్యాయవృత్తి అవలంబించారు. ప్రస్తుతం కిరుకూర్ లోని బి. టి. యస్ లో శిక్షణ పొందుతున్నారు.

సామాన్యకుటుంబానికి చెందిన శ్రీ రామిరెడ్డి ఐదు సంవత్సరముల క్రితం తన తండ్రిపోయిన కారణముగా కుటుంబభారాన్ని తమ తమ్ముడు తీసుకున్నాడు. ఈతనికి తల్లి, భార్య, ఇద్దరు తమ్ముళ్ళు మరియు ఒక కుమారుడు ఉన్నారు.

గత సంవత్సరము తన స్వగ్రామములో విశేషమైన పొందికుటుంబాన్ని కర్నూలుజిల్లా, ఆత్మకూరు తాలూకాకుచేర్చినారు. అచ్చటస్వల్ప వ్యవసాయముతో వారి కుటుంబము కాలముగడుపుచున్నది.

జర్మన్ మ్యూజియములలో భారతీయుల పర్యటన

హేంబర్గు (డాడ్), అక్టో 15

కొద్దిరోజుల క్రితం భారత దేశం నుండి ఏడుగురు మ్యూజియం నిర్వాహకులు పశ్చిమ జర్మనీలోని మ్యూజియములను పర్యటించటానికి వెళ్ళారు. మ్యూజియం నిర్వహణ పద్ధతులు, ప్రదర్శన పద్ధతులు ఇత్యాది విషయాలు పరిశీలించారు. జర్మన్ ప్రభుత్వఆహ్వానంపై వెళ్ళిన భారతీయులకు జర్మన్-ఇండియన్ సొసైటీ పక్షాన శ్రీ విల్ హెల్మ్ ఫాక్ పోత్మన్ ఆతిథ్యం ఇచ్చారు. వారు హేంబర్గులోని చేతివస్తువుల మ్యూజియంను, ఆరు మ్యూజియమ్‌లు సందర్శించారు. అతర్వాత బెర్లిన్‌లోని మానవ వర్ణనకు సంబంధించిన మ్యూజియంను సందర్శించారు. ఇందు భారత దేశానికి సంబంధించిన అనేక జానపద వస్తువులు వరుసలు శోభాయమానంగా ప్రదర్శింపబడి ఉన్నాయి. వీరు మ్యూనిచ్‌లో పాంచేతిక విజ్ఞాన మ్యూజియంను చూచారు.

ఒకరికిలోంగి భారతి సంప్రదింపులు జరిపేదిలేదు

చైనీయులను గెంటివేయుటకు భారతదేశం దీక్ష వహించిందని మీనన్ ప్రకటన

బెంగుళూర్, అక్టోబర్ 15

ఒకరికి లోబడి భారతదేశము యెప్పుడూ శాంతి సంప్రదింపులు జరుపదని, చైనీయులను గెంటివేయుటకు భారత దేశం కృతనిశ్చయమైచేసిందని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న యిచట ప్రకటించాడు.

శ్రీ మీనన్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ భారత దేశం యుద్ధాన్నారంభించాలనుకుంటూ హాలంతో లేకున్నా, దాడిని మాత్రము ప్రతిఘటించుట తప్పదని, చివరిమనిషి చివరి గుండువరకు భారతీయులు పోరాడతారని అన్నారు.

శాంతి ఒక గొప్పవిషయం. భారత దేశం శాంతి సంప్రదింపులను ప్రపంచమందలి యే భాగంలోనైనా జరుపగలదు. కాని ఒకరికి లొంగిపోయి శాంతిసంప్రదింపులను జరుపుటమాత్రం జరుగదని శ్రీ మీనన్ స్పష్టీకరించారు.

భారత దేశం చైనా భూభాగంపై యెప్పుడూ దురాక్రమణ జరుపలేదు. ప్రస్తుతం సరిహద్దుపైనున్న భారత సైనికుల్లో ఒక్క సైనికుడు గూడ చైనా భూభాగంలో లేడు. కాని చైనావారు భారతభూభాగాన్ని ఆక్రమించి సైనిక చౌకీలేర్పాటు చేశారని మీనన్ తెలిపాడు.

చైనా ప్రజలతో భారత దేశానికి వివాదమేలేదు. కాని చైనాప్రభుత్వం భారత భూభాగాలను ఆక్రమించుట వల్లే ప్రస్తుత విభేదాలు తలెత్తాయని ఆయన చెప్పాడు.

చైనా దురాక్రమణ చర్యల వల్ల భారత విదేశీ విధాన మేమీ మారదని, సమితిలో చైనా సభ్యత్వానికి యథారీతి కృషి జరుగుతుందని శ్రీ మీనన్ చెప్పాడు.

చైనా కుయిపుడు ఆల్బేనియా తప్ప ప్రపంచ మందలి యితర దేశాలేవీ అండగా లేవు అని ఆయన చెప్పాడు. ఈ సందర్భములో శ్రీ మీనన్ భారత ప్రభుత్వ విధానాలను వివరించారు. సరిహద్దులో ప్రస్తుతం భారత దేశము చైనాలను కేంద్రీకరించుట రక్షణ కొరకేనని ఆయన పశదపరచాడు.

పాకిస్తాన్-చైనాలో సరిహద్దుసంధి కుదుర్చుకొనుటను వ్యతిరేకించి భారత-చైనా దేశాల మధ్యనున్న ఉద్రిక్తపరిస్థితిని వినియోగించుకుని భారత దేశాన్ని లొంగదీయాలని పాక్ యిట్టి యెత్తుగడను వేసిందని నిజానికి చైనా అంటే పాకిస్తాన్‌కు ప్రీతిలేదని మీనన్ తెలిపాడు. గత 15 సంవత్సరాలనుండి పాకిస్తాన్ మనతో శాంతియుతంగా యుండలేదు. అయినా దాని నుండి గొప్ప యుద్ధ వ్యసనాదమేమీ లేదని ఆయన తెలిపాడు.

దేశప్రజలందరూ, భాషా, రాష్ట్ర విభేదాలను విస్మరించి సమైక్యతతో దేశరక్షణకు నడుంబిగించాల్సిన సమయమానన్నమైనది. కనుక ప్రజలంతా సమైక్యతతో శ్రీ నెహ్రూకు అండగా నుండాలని శ్రీ మీనన్ అభ్యర్థించాడు.

బెంగుళూరులో సోవియటు చలన చిత్రోత్సవం

బెంగుళూరు, అక్టో 15

అక్టోబరు 5వ తేదీన మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప యిక్కడ సోవియటు చలన చిత్రోత్సవాన్ని ప్రారంభించారు.

బెంగుళూరు మేయరు శ్రీ వి.ఎస్. కృష్ణయ్యర్, తదితర ప్రముఖుల సందర్భంలో ప్రసంగించారు.

భారత దేశంలో సోవియటు రాయబారి ఐ.ఎ. బెరిజ్నోవ్, సోవియటు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి గూర్చి వివరించారు. సభికులకు ఉపన్యాసాలు హత్తించారు.

అంతకుముందు మైసూరు ముఖ్యమంత్రి, భారత సోవియటు సాంస్కృతిక సంఘం వారు ఏర్పాటు చేసిన సభలో శ్రీ బెరిజ్నోవ్ ప్రసంగించారు.

సీతారాంబాగ్ యంగు ఫ్రండ్సు టీమ్ కార్యవర్గం

హైదరాబాదు, అక్టో 15

సీతారాంబాగ్‌లోని యంగ్ ఫ్రండ్ టీమ్‌కు యిటీవల జరిగిన ఎన్నికలలో టీమ్ అధ్యక్షులుగా శ్రీ శ. వర్ధన్ కార్యదర్శిగా శ్రీ ఎ. రాజగోపాలదాసులు, జోయింటుసెక్రటరీగా శ్రీ టి. యాదయ్య, మొదలయినవారు ఎన్నికయినారు. [illegible] శ్రీ టి. స్వామి శ్రీ [illegible] మరియు శ్రీ కె. రేణుకా రెడ్డి [illegible] ఎన్నికయినారు.

బ్రిటిష్ ఆర్థిక వ్యవసాయ నిపుణులు

శ్రీ హెచ్. ఎల్. చాలా పరిశీలన

హైదరాబాద్, అక్టో 15

లండన్‌లో [illegible] సారథ్యంలో ఆర్స్‌ధర్డులో బ్రిటిష్ వ్యవసాయ ఆర్థిక విధానాల సిద్ధాంతాలనూ, ఆచరణనూ తొమ్మిదిరోజులు పరిశీలించి ఈ నెలలో భారతదేశానికి తిరిగి వస్తున్నారు. శ్రీ హెచ్. ఎల్. చాలా భారతప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖలో ఆర్థిక వేత్త. చాలా విదేశీ దేశాలతో సంబంధంఉండే వస్తు ఆర్థిక విధానాలూ సరళ విధానములకు సంబంధించిన అంశములన్నింటిని పరిశీలించారు.

లయన్స్ క్లబ్ శాఖ ప్రారంభోత్సవము

బందరు, అక్టో 15

బందరు హిందూ కళాశాల ఆడిటోరియంలో లయన్స్ క్లబ్‌ను ప్రారంభిస్తూ లయన్స్ యింటర్ నేషనల్ ఆసియా కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. పండోలే మాట్లాడుతూ సాంఘిక సంక్షేమపు పరమార్థముగా తలపెట్టబడిన యీ సంస్థ వృద్ధిలోకి రావలెనంటే కార్యకర్తలైన మీరుసహకరిస్తేగాని అభ్యుదయము చెందదని వక్కాణించెను. జిల్లాల లయన్సు గవర్నరు అయిన శ్రీ ఎమ్.ఆర్. శాస్త్రి అధ్యక్షత వహించిరి. శ్రీ మాదిరెడ్డి కాలచంద్రరావు (కార్యదర్శి) యొక్క అభివృద్ధి నివేదికను సమర్పించారు.

బందరు [illegible] క్లబ్ అధ్యక్షులు శ్రీ ఎమ్. శేషగిరిరావు క్లబ్ దినదినాభివృద్ధికి స్థానిక ప్రజల సహకారమును, సలహాలను సంతృప్తిని విని యోగ పరచవలెనని కోరిరి. శ్రీమతి పరిపాలకురాలు (కలెక్టరు గారి పత్నిమణి) గారు మచిలీపట్నం 1000 రూపాయల ఖరీదుచేసే సందుకు జిల్లాశాఖాధికారి యైన శ్రీ హెచ్.ఎమ్. చౌదరికి వేదపఠనకు వినియోగపర్చవలసినదిగా యిచ్చిరి.

83 గురు సభ్యులతోనున్న లయన్సు క్లబ్ బందరులో యితోధికముగా అభివృద్ధి చెందగలదని ఆశిస్తూ విజయవాడ, గుంటూరు క్లబ్బుల అధినేతలు తమ తమ అభిప్రాయములను వ్యక్తీకరించిరి. బందరు లయన్సుక్లబ్ కార్యవర్గము శ్రీ మొదుమూరి శేషగిరిరావు గారు అధ్యక్షులుగాను శ్రీ గాదిరెడ్డి బ్రహ్మయ్య కార్యదర్శి (పబ్లిక్ పాపులర్ కూటమి) గాను ఉపాధ్యక్షులుగాను శ్రీ రాజా వర్తి సుబ్బారావు ద్వితీయ ఉపాధ్యక్షులుగాను శ్రీ ఎమ్. రామదాసరావు కార్యదర్శిగాను శ్రీ కోనా రాయణ స్వామిగారు కోశాధికారిగాను, ఎన్నుకొనబడినారు. లయన్సు సభ్యుడైన డాక్టరు మాదాల ప్రకాశరావుగారి కుమార్తెలు కోహిణి, లక్ష్మీగార్లు భరతనాట్య ప్రదర్శనము జరిపిరి. వారికి సభ్యులు రజత పాత్రికలు బహూకరించిరి. ఈ సభకు అధికారులు, అనధికారులు మొదలుగాగల పలువురు పెద్దలు హాజరయిరి. లయన్సుక్లబ్ కార్యదర్శి ఎమ్. కాలచంద్రరావుగారు వందన సమర్పణ చేసిరి.

ఆసియాకార్యదర్శి ఎస్.ఎస్ పండోలే జిల్లా గవర్నరు శ్రీ ఎమ్. ఆర్. శాస్త్రి గార్లకు గౌరవార్థం హిందూ కళాశాలలో విందు జరుపబడినది.—

ఆదిలాబాదు జిల్లాలో 2 కె.వి. సబ్ స్టేషన్లు

నెలరోజులలోపల కృషి

ఆదిలాబాదు, అక్టో 15

ఆదిలాబాదు జిల్లాలో సమృద్ధిగా విద్యుత్ సరఫరా సౌకర్యం కల్పించుటకై రెండు [illegible] కె.వి. సబ్ స్టేషనులు నిర్మించబడుచున్నవి. నిర్మల్ - ఆదిలాబాదు మధ్య [illegible] కె.వి. లైను యే [illegible] పనులు జరుగుచున్నది. నిర్మల్ - కాగజ్‌నగర్ మధ్యప్రాంతాలకు విద్యుత్ సరఫరా [illegible] లోపల అన్ని వేళలలోగ [illegible] చేయుటకు వీలుగా [illegible] కాగజ్‌నగర్ మధ్య 11 కె.వి. [illegible] జరుగుచున్నది.

మరో రెండు భారత విమానాలు

చైనా భూభాగంపై విహరించాయని న్యూచైనా వార్తా సంస్థ ఆరోపణ

పెకింగ్, అక్టోబర్ 15

మరో రెండు భారత విమానాలు గత శనివారం చైనా భూభాగంపై విహరించాయని న్యూచైనా వార్తా సంస్థ నిన్న ఆరోపించింది.

టిబెట్ లోని మిగిటున్ ప్రాంతంపై ఒక విమానం విహరించిందని, సాంగ్పో నది పొడుగునా రెండవది విహరించిందని వార్తా సంస్థ పేర్కొన్నది.

భారత సేనలను ఉపసంహరించుకొనకపోతే ప్రతిఘటించుట తప్పదని హెచ్చరిస్తూ భారతదేశానికి నిరసన తెలిపిన తర్వాత విమానాలు విహరించిన సంఘటనను వార్తా సంస్థ వెల్లడించింది.

హెర్రింగు చేపల అన్వేషణ

హాంబర్గు, అక్టో 15

ఇటీవల హాంబర్గులోని మత్స్య పరిశోధన సంస్థ ఆధ్వర్యమున అంతర్జాతీయ సాగర పరిశోధకులు సమావేశమయ్యారు. హెర్రింగ్ చేపలు దొరకు దేశాల ప్రతినిధులు గోష్ఠిలో పాల్గొన్నారు. పూర్వం మిక్కుటంగాఉండే చేపల సంఖ్య ఇటీవల తగ్గిపోయింది. దీనికి కారణం కనుగొనడానికి ప్రయత్నం చేశారు. హెర్రింగ్ నిధులుఅంతే దానికి ఆర్థిక ప్రాముఖ్యమెండు. అందుకని హెచ్చువ్యయంచేసి ఐదు పరిశోధన చేపలు నిర్మించి పరిశోధనలు కొనసాగించడానికి సంకల్పించారు- అట్లాంటిక్ సముద్రం ఉత్తర ప్రాంతం నుండి ఇంగ్లీష్ ఛానల్ వైపుకు హెర్రింగ్ చేపలదండు వలస పోవడం కనిపెట్టేరు. (యు.పి యన్.)

జాతీయ అకాడమీలో శిక్షణ పొందుచున్న ఒకవ్యక్తి

పరదపాలు

ముస్సూరి, అక్టోబర్ 15

పరిపాలనా విషయాలలో జాతీయ అకాడమీలో శిక్షణపొందుచున్న శ్రీ కె. యస్. కృష్ణమూర్తి (మద్రాసు) జమునావది వరద నీటిలో కొట్టుకపోయాడు. శ్రీ కృష్ణమూర్తి మరో నలుగురుకలిసి యిచటికి 15 మైళ్ళ మేరలోనున్న జమున వంతెన దగ్గరకు పిక్‌నిక్ వెళ్లారు. వంతెనదగ్గరే యీ ప్రమాదం సంభవించింది.

కావలెను

గృహ నిర్మాణములో అనుభవముగల మేస్త్రీలు, ఓవర్సీర్లు, సూపర్వైజర్లు పూర్తి వివరములతో "దుర్గారాప్ ప్రసాద్", జూబ్లీ హిల్స్, హైదరాబాద్-4 వకు దరఖాస్తులు పంపవలయును.



ఒక చిన్న సాధనము?

ప్రపంచమంతటిని వినిపింప చేస్తుంది.

* * * *

murphy radio

Delights the home!

హైదరాబాద్ రేడియో హౌస్

అబిడ్ రోడ్ - ఫోన్: 85478.

వేలం ప్రకటన

రాజేంద్రనగర్ పశుపోషణ, పాలక్షేత్రం యొక్క హెచ్. ఎ. సి. ఎ. క్షేత్రం రైస్ట్రిక్ట్ విభాగం గాంధీ బావులి ప్రాంతంలోని చింతచెట్ల నుండి చింతపండ్లు, పీతాఫలం చెట్లనుండి పీతాఫలాలను పేరించే హక్కును వేలం వేస్తారు. 1962 అక్టోబరు 25వ తేదీ గురువారం మ॥ 2-30 గంటలకు హెచ్. ఎ. సి. ఎ. క్షేత్రం ఆవరణలో క్షేత్రం మూపరిపాలకులు యీ వేలం జరుపుతారు. వేలంలో పాల్గొనడానికి వీలుగా ప్రతిపాటదారు రూ. 100 లు డిపాజిటు చేయాలి.

రాజేంద్రనగర్ పశుపోషణ, పాలక్షేత్రం మూపరిపాలకులు వాణ్యాలయంనుండి వేలానికి సంబంధించిన యితర వివరాలను పొందవచ్చు.

సూపరింటెండెంటు

పశుపోషణ, పాలక్షేత్రం

రాజేంద్రనగర్, హిమాయత్‌సాగర్ పోస్టు

హైదరాబాదు-దక్షిణ.

చిట్ టెండర్ నోటీసు నెం. 5

టెండర్ పంపుటకు తేదీ పొడిగింపు

హైదరాబాద్ కూకట్‌పల్లి వద్ద సింథెటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీకి అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నిర్మాణమునకు టెండర్లు పంపదలచిన కంట్రాక్టర్లు టెండరు డాక్యుమెంట్ల అమ్మకము మరియు టెండర్లు పంపవలసిన ఆఖరు తేదీలకు దిగువ మదాహరించిన మార్పుల గమనించగలరు.

(1) టెండర్లు 31-10-62 పా॥ 3-30 వరకు అంగీకరింపబడును.
(2) టెండర్లు 31-10-62 పా॥ 4-0 గం. కు తెరువబడును.
(3) బిడ్డులు మరియు స్పెసిఫికేషను షెడ్యూలులో టెండరుఫారములు 18-10-62 నుండి 25-10-62 వరకు నిర్ణీతమైన ఖరీదు రు. 20-40 వ. పై. చెల్లించిన శాఖాలయపు పనిరోజులలో అమ్మబడును.
(4) ఇతర వివరములన్నియు దిగువ పట్టికము చేసినవారికే యిదివరలో ప్రకటించబడిన చిట్ టెండర్ నోటీసు నెం. 5 లో చూపబడిన ప్రకారము వుండును.

ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్

గాంధీభవన్ లిమిటెడ్ తరపున

హైదరాబాద్- (అం-ప్ర) ప్రాజెక్టు ఇంజనీర్.

తేది. 8-10-62

పెరూలో తీవ్రకాటక పరిస్థితులు

కొన్ని రైతుకుటుంబాలు ఆహారార్థం పిల్లలను విక్రయిస్తున్నట్లు వార్త

లీమా, అక్టో 12

పెరూవియా కోల్ కాలంబా ప్రాంతంలోని రైతులు కాటక పరిస్థితికి గురియై ఆహారానికి పిల్లల నమ్ముకుంటున్నారని "లా ప్రెన్సా" అను దిన పత్రిక నిన్న వెల్లడించింది.

పై ప్రాంతంలో యీ సంవత్సరం మొదట వర్షాభావంవల్ల తర్వాత అతివృష్టివల్ల పంటలు దెబ్బతిన్నాయని, అందువల్ల తినతిండిలేక ప్రస్తుతంకొన్ని రైతు కుటుంబాలు గోధుమతేకమక్కజొన్నలకు బదులు పిల్లలను విక్రయిస్తున్నారని ఆ పత్రిక వెల్లడించింది.

కొన్ని కుటుంబాలు తమ పిల్లలను ధనిక కుటుంబాల దగ్గరఉంచి వారికి ఆహారమిచ్చిస్తూ అందుకుబదులు వారికి చేయుచున్నపని "లా ప్రెన్సా" పత్రిక టించింది.

పంచాయతీ సమితులలో సుపరిపాలనకు సహకరించండి

కార్యకర్తలకు శాస్త్రీజీ కాంగ్రెస్ కార్యదర్శి విజ్ఞప్తి

కర్నూలు, అక్టోబర్ 15

"పంచాయితీ సమితుల పరిపాలన వికేంద్రీకరణ పక్రమంగా వుండాలంటే ముఖ్యంగా సమితి అధికారి ఇటు ప్రజలతో, అటు విస్తరాధికారులతో ప్రజాస్వామిక పద్ధతులతో వుండాలి" అని శాస్త్రీజీ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. వి. శేషాద్రి మొన్న బాగల మర్రి మండల కాంగ్రెసు కార్యవర్గ సమావేశములో తెల్పారు.

మరియు కాంగ్రెసు సమితి అధ్యక్షులు కనీసం కాంగ్రెసు సంఘాలతో సంప్రదించి గ్రామ అవసరాలను తీర్చాలనీ, బి. డి. ఓ. ల పై ఆధారపడి, పరిపాలనను వారికిచ్చి కేవలం సమితి సమావేశాలకు హాజరు కావడమే వారి కార్యక్షేత్రమని గుర్తించుకోవాలి. దీనివల్ల కాంగ్రెసు సంఘాలకు గ్రామాలలో సజీవంగా వుండడము లేదని, కేవలం ఎన్నికలప్పుడే సమితి నాయకులు వస్తారనే అపవాదువున్నదని, కూడా చాలమంది కార్యకర్తలు శాస్త్రీజీ కాంగ్రెసు కార్యదర్శికి ఫిర్యాదు చేశారు,

మరియు కాంగ్రెసు కార్యకర్తలు సమితి అధ్యక్షుల దగ్గరికి రాయబారము వెళ్ళినప్పుడు అధికారమంతా బి. డి. ఓ. ల దగ్గరవున్నదనీ; బి. డి. ఓ. ల దగ్గరికి వెళ్ళితే అధ్యక్షుని దగ్గరికి పొమ్మని చెప్పుతున్నట్లు కూడా కొందరు తెల్పారు.

శ్రీ శేషాద్రి మాట్లాడుతూ తాము ఈ విషయము శాస్త్రీజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. పుల్లారెడ్డి (సమితి అధ్యక్షుడు) ద్వారా జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్యకు విజ్ఞప్తి చేస్తామన్నారు. మరియు ఈ విషయము జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి; జిల్లా కలెక్టర్ శ్రీ గురుదాస్‌కు కూడా విజ్ఞప్తి చేస్తానని శ్రీ శేషాద్రి పేర్కొన్నారు.

తర్వాత సమితుల సమావేశాలముందే స్థానికంగా వుండే మండల, శాస్త్రీజీ కాంగ్రెసు సభ్యులు చేసిన సూచనలు పక్రమంగా వుంటే సమితి అధ్యక్షులు సహకరించాలని కూడా తీర్మానించారు.

(స్వ. వి.)

ఎల్.ఐ.సి. క్లెయిముల పరిష్కారం

బొంబాయి, అక్టో 15

జీవితభీమా కార్పొరేషనుయూనిట్ న్యూ ఇండియా కారు స్వర్గీయులయిన శ్రీ యస్. రాజరత్నం నాడారుకు జారీచేసిన పట్టాసొమ్ములను రాబట్టుకొనుటకు వేసిన దావాలో మదరాసు హైకోర్టు యిచ్చిన తీర్పుగురించి దేశంలోని వార్తాపత్రికలు ఈమధ్యన యెక్కువగా ఆందోళన చెందాయి.

ఈ తీర్పులో అన్ని అంశములను తుణ్ణముగా పరిశీలించిన తరువాత జీవిత భీమాకార్పొరేషను ఈ పట్టాపై క్లెయిమును పూర్తి మొత్తమైన రు. 50,000లకు పరిష్కరించినట్లు కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బి. కె. కౌల్ ఈ నెల 12న బొంబాయిలో పత్రికటించారు-

ఎవరి సొమ్ములైతేనకు అప్పగించబడినవో అట్టిపట్టాదారులకు న్యాయతః రావలసిన సొమ్ములను వారికిచెల్లించుటయే కార్పొరేషను యొక్క విధి విధానములని పత్రికలకు, పట్టాదారులకు, ప్రజలకు కూడా కార్పొరేషను చైర్మన్ తన పత్రికటనలో హామీనిచ్చారు. ఈ వ్యాపారం జాతీయం చేయబడి, కార్పొరేషను స్థాపించబడినప్పటినుండి పరిష్కారముకాకుండావున్న క్లెయిములను పరిష్కరించడానికి శాంయాపన జరిగే విచారణలుఅక్కరలేని క్లెయిములను త్వరితంగా పరిష్కరించడానికి అనేక చర్యలు తీసుకోబడినవి.

పట్టాదారులుదరఖాస్తుపెట్టినప్పుడు ముఖ్యమయిన కొన్ని విషయములను మరుగు పరుచుటవల్ల అట్టి పట్టాలపై వచ్చి నిరాకరించబడిన క్లెయిములు కొద్ది మినహా-అనేక వేల కుటుంబాలు జీవితభీమా పట్టాలపైక్లెయిముసొమ్ములను అందుకుంటున్నవి. అందులో కొన్ని శాలాతీతమైనవికూడా.

విచారణలోవున్న క్లెయిముల విషయములోనే ఎక్కువగా ఆలస్యము జరుగుతూ వుంటుంది. అట్టిఆలస్యములు అనేక సందర్భాలలో కార్పొరేషనుకు అతీతమైన కారణాలవల్లకలుగును.

మోసపు క్లెయిములు లేదా ముఖ్యమయిన కొన్ని సంగతులను మరుగు పరచిన క్లెయిములను యథాశాపంగా పరిష్కరించక పాధ్యమైనంతవరకు కార్పొరేషను జాగ్రత్త వహించవలసిన అవసరము వున్నదని చైర్మన్ అన్నారు-

పత్రికలకు, పట్టాదారులకు, ప్రజలకు తిరిగి హామీనిస్తూ, ఎల్.ఐ.సి.అధికారుల వద్దమన్న సాక్ష్యాన్నిబట్టి మోసములని భావించిన క్లెయిములను నిరాకరించినా, కార్పొరేషనపట్టాలు కలిగించే అభేద్యమైన రక్షణకుపవిధముగానూ భంగముకలుగదనియు, సాధారణంగా క్లెయిముల పరిష్కారమును త్వరిత పరచుటయే ముఖ్యాంశమని శ్రీ కౌల్ అన్నారు.

మాస్కోలో గాంధీ శాంతి సంస్థ ప్రతినిధి వర్గం

సోవియట్ శాంతి సంఘ కార్యకర్తలతో భేటీ

మాస్కో, అక్టోబర్ 15

గాంధీ శాంతి సంస్థ ప్రతినిధి వర్గ సభ్యులకు యీ నెల 6 వ సోవియట్ శాంతి సంఘం ఆతిథ్యమిచ్చింది. ఈ ప్రతినిధివర్గంలో యు. ఎన్. ఢేబర్, ఆ. రామచంద్రన్ సభ్యులుగా వున్నారు

సోవియటు శాంతి సంఘం కార్యదర్శి మిహాయిల్ కొటోక్, సోవియటు ఆసియా ఆఫ్రికా ఐక్యతా సంఘ ఉపాధ్యక్షులు అనటోలీ సొప్రనోవ్, తదితర సోవియటు పౌర ప్రతినిధులూ భారతీయ ప్రతినిధులకు సస్వాగతమిచ్చారు.

వారు స్నేహపూర్వకమైన సంభాషణ జరిపి, సోవియటు-భారత ప్రజల మధ్య సహకారాభివృద్ధిని గూర్చి ఒకరి అభిప్రాయాలొకరికి తెలియ జేసుకున్నారు.

భారతీయ అతిథులు, సోవియట్ ప్రజలు చూపే ఆతిథ్యానికి ఆదరణకూ హృదయపూర్వకమైన కృతజ్ఞత తెలియజేశారు. సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణ గూర్చి, అణ్వస్త్ర పాటవ పరీక్షల విరమణ గురించి ఒడంబడికను సాధించడానికి సోవియటు దేశమూ, ప్రభుత్వమూ, స్వయంగా నికితా కృశ్చేవ్ చేసిన మహత్తర కృషిని ప్రశంసించారు వారు.

సోవియటు-భారతదేశాల శాంతి యోధుల మధ్య సంపర్కాలు, వారి సంయుక్త కార్యాచరణ పెంపొంది శాంతి పటుతరం కావడానికి దోహదమవుతాయనే విశ్వాసాన్ని వెల్లడించారు వారు.

తాష్కెంటులో భారత పార్లమెంటు సభ్యులు

తాష్కెంట్, అక్టోబర్ 6: సర్దార్ పటుకమ్‌సింగ్ నాయకత్వాన సోవియటుదేశంలో పర్యటిస్తున్న భారత పార్లమెంటరీ ప్రతినిధి వర్గం యీనాటి మధ్యాహ్నం తాష్కెంటు ఆవుకర్మాగారాన్ని సందర్శించింది. అతిథులు స్పిన్నింగు, వీవింగ్ మిల్లులను చూశారు. ప్రతినిధివర్గ సభ్యులకు బట్టల నమూనాలు బహూకరించబడ్డాయి. తరువాత భారతీయ అతిథులు రిపబ్లికన్ ఆర్థిక సంఘ సభ్యులను కలుసుకున్నారు.

సాయంకాలం అతిథులు ఉజ్బెక్ ఫిల్మ్ స్టూడియోన్‌ను సందర్శించారు. (టాస్)

న్యాసాలెండ్ రాజ్యాంగం సంస్కరణల సమావేశం

లండన్‌లో నవంబరు 12 న యేర్పాటు

లండన్, అక్టోబర్ 15

రొహేడేషియా, న్యాసాలెండ్ సమాఖ్యలోని మూడు రాజ్యాలలో ఒకటైన న్యాసాలెండ్ భవిష్యత్ రాజ్యాంగమును నిర్ణయించే సమావేశం లండన్‌లో నవంబరు 12 వ పర్యాటు చేయవలెనని సంకల్పించినట్లు లండన్‌లో ప్రకటితమైనది.

బ్రిటిష్ ఉపప్రధాని శ్రీ ఆర్. ఎ. బట్లర్ పత్రికాపాదన ప్రకారం నవంబరులో యీ సమావేశానికి ఏర్పాట్లు న్యాసాలెండ్ గవర్నర్ చేస్తున్నారు.

న్యాసాలెండ్ లెజిస్లేచర్ కౌన్సిల్‌లో మెజారిటీ పార్టీ మంత్రి కాంగ్రెస్ పార్టీనుంచి ఆరుగుర్నీ యునైటెడ్ ఫెడరల్ పార్టీనుంచీ ముగ్గుర్నీ యీ సమావేశానికి ప్రతినిధులుగా తీసుకుంటారు.

న్యాసాలెండ్ రాజ్యాంగ సంస్కరణల సమావేశం క్రిందటిసారి జరిగి రెండు సంవత్సరాలైనది. సమావేశం ఫలితాలను మంత్రి కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ హేస్టింగ్స్ బాండా ప్రశంసించారు.

కొత్త రాజ్యాంగం ప్రకారం దాదాపు అందరూ ఆఫ్రికన్ ప్రతినిధులే ఉన్న లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పడినది. న్యాసాలెండ్ ఆర్థిక సమస్యల పరిశీలనకు శ్రీ బట్లర్ నియమించిన సలహాదార్లు న్యాసాలెండ్‌లో పరిశీలించి నివేదికను సమర్పించారు.

మెసర్స్ కల్వ సూర్యనారాయణ కమిషన్ ఏజంటు ఉస్మాన్‌గంజ్

ఫోన్ నెం 4412

హైదరాబాద్, అక్టో 15

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100కిలో గ్రాములు)

పొలక్కులు బియ్యం	54-00	58-00
గుజ్జాలు	60-00	61-50
నెం. 19 నెంబర్లు	58-00	57-00
దొడ్డుబియ్యం	47-00	50-50
గర్కలు	60-00	52-00
జానకరాంలు	54-00	59-00
బంగారుతీగెలు	67-00	69-00
గొట్టెబియ్యం	41-00	45-00
24 నెంబర్లు	65-00	67-00
ఎస్. కె. కె. బియ్యం	64-00	65-50
పాంబట్లు	68-00	70-00
వరంగల్ పాంబట్లు	67-00	78-00
కుసుమబియ్యం	58-00	59-00
పచ్చజొన్నలు	88-00	88-50
చట్టిజొన్నలు	42-00	47-00
తెల్లజొన్నలు	54-00	58-50
పసుపు	175-00	177-00
కందులు పెద్దవి	59-00	62-00
కందులు చిన్నవి	55-00	58-00
మినుములు	69-00	75-00
పెసగలు	50-00	52-00
పెసలు	44-00	46-50
ఉలవలు	81-00	82-00
శెనగలు	58-00	64-00
మిరపకాయలు	240-00	290-00
చింతపండు	80-00	125-00
వుల్లిగడ్డ	17-00	21-00
యెల్లిగడ్డ	105-00	118-00
తెల్లనువ్వులు	90-00	100-00
ఆముదాలు	60-00	62-00
ధనియాలు	58-00	64-00
కుసుమలు	70-00	78-25
ఇలాతిపల్కు పెద్దది	105-00	108-00
ఇలాతిపల్కు నం॥ 8	82-00	85-00
బస్‌సిగోధుమలు	68-00	75-00
శర్బతి గోధుమలు	45-00	61-00
పత్తిగింజలు	86-00	88-50
కందిపప్పు పెద్దది	60-00	65-00
కందిపప్పుచిన్నది	56-00	60-00
పెసగపప్పు	57-00	62-00
మినుపపప్పు	100-00	104-00
పెసరపప్పు	62-00	64-00
పల్కుమావె 10కిలోలు	18-44	19-50
కల్నిపిండి	25-75	25-00

1965 ఎన్నికలలో కేరళ కాంగ్రెస్ మెజార్టీ సాధిస్తుంది

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీడి. సంజీవయ్యఆశాభావం

హైదరాబాదు, అక్టో 15

1965 లో కేరళలో జరుగనున్న సాధారణ ఎన్నికలందు కాంగ్రెసుపార్టీ అధికారంలోకి రాగలదని తనకునమ్మకముందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య నేడిచట తెలిపారు.

ఢిల్లీకు డి నేడిచటికి వచ్చిన శ్రీ సంజీవయ్యవి.టి.బి.నిలేశ్వరితోమాట్లాడుచు కేరళ శాసనసభలో విశేష పెట్టబడిన విశ్వాస రాహిత్య తీర్మానం అత్యధిక మెజార్టీతో ఓడింపబడుటవల్ల అచటి కాంగ్రెసుమంత్రివర్గంబలముగా యున్నట్లు తేలిందన్నారు. ప్రస్తుతం కేరళ కాంగ్రెస్ వారులమధ్యసంపూర్ణ సహకార ముందని గూడ ఆయన చెప్పాడు.

మిశ్రమప్రభుత్వంనుండి పి.ఎస్.పి. మంత్రులు రాజీనామా యిచ్చినా మంత్రిమండలి మాత్రం బలహీనం కాలేదు. ప్రస్తుతమున్న ఐక్యతను కాంగ్రెస్ వారులు నిలుపుకుంటే కాంగ్రెస్ కేరళకు సుపరిపాలనను ప్రసాదించగలదని, అట్టి సుపరిపాలనకై మంత్రివర్గం కృషిచేయుచున్నదని, మంత్రివర్గం కృషిఫలిస్తే 1965 ఎన్నికలలో విజయం కాయమని శ్రీ సంజీవయ్య చెప్పారు.

ఈమధ్య జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పలుకుబడిని ప్రస్తావించగా కాంగ్రెస్ పార్టీ కొంతవరకు బలపడిందని, అయినా మున్సిపల్ ఎన్నికలవల్లపలుకుబడిని గడించలేమని శ్రీ సంజీవయ్య చెప్పారు.

శ్రీ సంజీవయ్యయిచటికి రాగానే విమానాశ్రయంలో శ్రీజి.జ్ఞానయ్య పి.సి.సి.కార్యదర్శులు, శాసనసభ్యులు, పలువురు కాంగ్రెస్ వారులు స్వాగతం చెప్పారు.

భారతదేశంలో పరిశోధనలకు బ్రిటిషు సంస్థల ప్రోత్సాహం

లండన్, అక్టోబర్ 15

భారతదేశంలో పరిశోధనలు చేయడానికి సంవత్సరానికి ఇద్దరేసి అధ్యాపకులను పంపించే పథకమును రాయల్ సొసైటీ, లెవర్ హోమ్ నిధి ప్రకటించవి.

నియామకాలను రాయల్ సొసైటీ, చేస్తుంది. ఆర్థిక ఏర్పాట్లను లెవర్ హోమ్ నిధి చేస్తుంది. భారతదేశంలోని పరిశోధన కేంద్రాలు లేదా విశ్వవిద్యాలయాలలో వీరిలో ఒక్కొక్క అధ్యాపకుడు బాబుగేసి పనిచేస్తాడు.

బాగా అనుభవంగల అధ్యాపకులను మాత్రమే పంపిస్తారు. కనుక ప్రయోజనకరమైన పరిశోధనలను భారతదేశంలో వారు ప్రోత్సహించే అవకాశం ఉన్నది. పరోక్ష విశ్వవిద్యాలయాలకు పంపించవలసినవారి నిపార్సు చేసేందుకు భారతదేశంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. మొదటి అధ్యాపకుడు 1963 అక్టోబర్‌లో భారతదేశం చేరుకుని 1964 ఫిబ్రవరి వరకూ పనిచేస్తాడు.

భారతదేశంలో ఏర్పడిన సంఘంలో సభ్యులు-విద్యాశాఖ పాంశేకి పలహా దారు ఆచార్య ఎమ్. ఎస్. భాభర్, ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ సి. డి. దేశముఖ్, మద్రాస్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎ. ఎల్. ముదలియార్, ఆచార్య రుబ్రమ్ బోస్.

అరబ్ దేశాలమధ్య రాజకీయైక్యత

అంత తేలికగా సాధ్యమయ్యేది కాదని బెన్ బెల్లా

న్యూయార్కు, అక్టోబర్ 15

అరబ్ దేశాలమధ్య రాజకీయైక్యత అంత తేలికగా అంత త్వరలో సాధ్యమయ్యేదికాదని అల్జీరియా ప్రధాని అహమద్ బెన్ బెల్లా అభిప్రాయపడ్డారు. అరబ్ ముస్లిం కూటమి నేర్పాటుచేయు విషయంలో తాము సముఖంగా లేననిగూడ ఆయన తెలిపాడు.

సమితిలోని అమెరికా ప్రధాన ప్రతినిధి స్టీవెన్‌సన్‌తో అల్జీరియా భవిష్యత్తుమ గూర్చి మాట్లాడుచు ఆయన సైవిధంగా అభిప్రాయపడ్డాడు. అల్జీరియా తటస్థ విధానాన్ని అనుసరిస్తుందని, తటస్థదేశాలతోగూడ అది తటస్థంగా యుంటుందని ఆయన చెప్పాడు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధాన్ని ముఖ్యంగా సాధించాలని బెన్ బెల్లా కోరాడు. ఈ సమస్యపై తాము చర్చలు జరుపు యోగ్యత కలిగి యున్నామన్నాడు.

మడికొండ పూర్వ విస్తరణ బ్లాక్ ప్రారంభోత్సవం

వరంగల్, అక్టో 15

వరంగల్ జిల్లాలోని మడికొండ పూర్వ విస్తరణ బ్లాక్‌కు రాష్ట్రప్రజాపనులు పంచాయతీరాజ్ శాఖల మంత్రి డా॥ యం. చెన్నారెడ్డి యీ నెల 17 వ ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సందర్భంలో జరిగే సభకు రాష్ట్రప్రాంతీయ సంఘ అధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షత వహిస్తారని తెలుస్తున్నది. ఈ బ్లాక్ ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు భారీ యెత్తున జరుగుచున్నవి.

ఐసంత్ హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

—ఈస్టిండియా విడుదల.

పద్మశ్రీ వారి

సిరిసంపదలు

డైరెక్షన్... పి.పుల్లయ్య B.A

4 వ సంయుక్త వారం

శ్రీ కృష్ణసాయి ఫిలిమ్స్ వారి:

మాయా మోహిని (తెలుగు)

తా: రాజశ్రీ. హరిణి, లీలావతి జయశ్రీ. ఉదయకుమార్.

దర్శకత్వం: H. కృష్ణమూర్తి

సంగీతం: రాజన్ & నాగేంద్ర

అశోక్ - హైదరాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥

మనోహర్ - సికింద్రాబాద్

ఆటలు: 6-15. 9-30.

—పూర్ణ పిక్చర్స్ విడుదల.

వెండి బంగారుధరలు

సముద్రాలరాఘవులుగారి చంద్రయ్య

ఫోన్ నెం. 4620

హైదరాబాద్, అక్టోబర్ 18

బంగారం	118-75
ఆర్నోక్ పీస్	119-00
పవరను	95-00
వెండి(1 కిలో)	214-00
చిల్లర	2-20

2 వ వారం

అంజలి పిక్చర్స్

స్వర్ణమంజరి

తా: ఎన్. టి. రామారావు, అంజలీదేవి.

రహత్ మహల్ ముషీరాబాద్

ఆటలు: 6-00, 9-30.

—ఫిమ్రియా విడుదల.

నేటి రాత్రి

కాస్మోస్ పిక్చర్స్:

హరిశ్చంద్ర (తెలుగు)

కమల్ - హైదరాబాద్

ఆటలు: 6-00, 9-30.

గొప్ప ఆకర్షణ:

"భద్రాచలం సీతారామ కళ్యాణం"

—జి. వి. పిక్చర్స్ విడుదల.

అక్టోబర్ 16, 17, 18

తేదీలు: ప్రతిరోజు

సా॥ 2-30 గం.

మ్యాట్నీలు.

వదినగారి గాజులు

తా: అంజలి, జమున, చలం.

కమల్ హైదరాబాద్.

8 వ సంయుక్త వారం

సాగర్ హైదరాబాద్ సెలెక్టు బొలారం

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-00, 9-30.

మరియు లక్ష్మీ- వరంగల్

నందీ పిక్చర్స్: నాగార్జున (తెలుగు)

16 వ సంయుక్త వారం!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్: కులగోత్రాలు

నిర్మాత: ఎ. వి. సుబ్బారావు

దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ.

దీపక్ మహల్ హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

నవయుగ.

నేటి రాత్రి నేటి రాత్రి

ఏకగ్రీవముగా పొగడబడుచున్న అద్భుత చిత్రం.

అలంకార్ చిత్రావారి:

బాత్ ఏక్ రాత్ కి

తా: దేవానంద్, వహీదా రెహమాన్, జానీవాకర్, నవీన్, ఛటర్జీ, ఉల్లాస్, జగదీష్ సేథి, ఎస్. వజీర్, అనిత్ సేన్ చంద్రశేఖర్.

దర్శకత్వం: శంకర్ ముఖర్జీ

సంగీతం: యస్. డి. బర్మన్

ప్యాలెస్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30. 9-30.

—కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ విడుదల.

ఉచితము

2 సబ్బు బిళ్లలతో ఒక పెన్సిలు* యివ్వబడుతుంది

నహాన్

మీరు నమ్మిన రోగనిరోధక సబ్బు

మీ మరాణదారుని అడగండి

*పెన్సిళ్లు స్టాకు యున్నంత వరకు

టాటా ఉత్పత్తి

ఈ బహుమతి, హైదరాబాద్, సికింద్రాబాద్, విజయవాడ, గుంటూరు, తెనాలి, మచిలీపట్నం, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, కొత్తగూడెం పట్టణములకు మాత్రమే పరిమితమై యున్నది.

మహిళలకు నాయకురాలైన ఉపాధ్యాయుని భార్య

యార్క్‌షైర్‌లోని చిన్న గ్రామం కాట్ హిల్‌లోని బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుని భార్య శ్రీమతి పైల్ స్థానిక మహిళా సంస్థలో మామూలు సభ్యురాలుగా అడివరకు.

గ్రామంలోని సమావేశ మందిరానికి, ఆల్బర్ట్ హాల్‌కూ చాలా దేడా ఉంటుంది. తమతోపాటు సభ్యురాలుగా ఆమెకు పరిచయం ఉన్న ప్రతినిధులకు తెలిసి ఉండాలి- ఆల్బర్ట్ హాలులో వేదిక వద్దకూ వెళ్ళిప్పటి ఆమె ఆదుర్దా. అయితే చాలా సమర్థవంతంగా నిర్వహించినారు. సభను ఆమె, అధ్యక్షురాలుగా ఆమె చేసిన ప్రసంగం సరసంగానూ, నిర్మాణాత్మకంగానూ ఉన్నది.

శ్రీమతి పైల్ విజయానికి ఒక కారణం కష్టపడి అన్ని అంశాలనూ క్షుణంగా నేర్చుకునే సామర్థ్యం, మామూలు గృహిణి-వృత్తులలో ఉండే మహిళలకైతే ఉపన్యాసాలు చేయడం సమావేశాలనుజరిగించడం వంటివన్నీ సులభం, ఇవన్నీ నేర్చుకొన వలసి వచ్చినది శ్రీమతి పైల్- క్షుణ్ణంగా నేర్చుకున్నది.

మహిళా సంస్థలు గ్రామీణ సంస్థలు తనూ భర్తా ఉంటున్న గ్రామంలోని మహిళా సంస్థలో సభ్యురాలుగా 1948 లో చేరినారు ఆమె.

ఆసక్తికల విషయాలనుచర్చించుకోడానికి, ప్రపంచ మంతటి మహిళల సమస్యలను తెలుసుకోడానికి ఉపయోగ పడుతవి స్థానిక సమావేశాలు, రాజకీయాలకు నిమిత్తం లేదు. మహిళా సంస్థలకు పార్టీ అధికారంలో ఉన్నా, ఈ సంస్థల మాటకు విలువ ఉంటుంది ప్రభుత్వం దగ్గర.

గ్రామీణ మహిళా సంస్థలో చేరిన తరువాత ....అనతి కాలంలోనే అధ్యక్షత వహించ వలసినదిగా ఆమెను కోరినారు. ఆ అనుభవమును ఇట్లా వివరించారు. ఆమె; "చాలాసంతోషం కలిగిన దనుకోండి. అయితే మరిభయం కూడా వేసినది. ఎందుకంటే మహిళా సంస్థల పని ఏమీ తెలియదునాకు. నేను చేయవలసిన పనులేమిటో తెలియదు అనుభవం కావలసి ఉన్నా, నాకు ఆహారమైన సంగతులన్నీ నేర్చినది మహిళా సంస్థల కర పత్రం. కాలం గడచిన కొద్దీ అనుభవం కూడా సంపాదించాను. అది ఏమంత సులభం కాదు."

ముమ్మందు నాయకులుగా దునికి వచ్చేవారికోసం మహిళా సంస్థల కేంటి వ్యవస్థాపకులు వెడుతూంటారు. గ్రామీణ మహిళా సంస్థ అధ్యక్షురాలుగా ఆమె కృషిని గమనించారు. ఆకార్య కర్తలు- మహిళా సంస్థల కార్య కర్తలందరూ,- జాతీయ సమాఖ్య కార్యవర్గ సభ్యులకు సహాయందూ ఎన్నిక కావలసినదే. మొత్తం 5,00,000ల మంది సభ్యులున్నారు. వారిలో ఎక్కువ మంది బలపరిచే అభ్యర్థే అధ్యక్షస్థానానికి ఎన్నికవుతారు.

మెల్లి మెల్లిగా ఇంకా ఇంకా ఎక్కువ బాధ్యతలను స్వీకరించారు. శ్రీమతి పైల్ తన గ్రామీణ సంఘం సమస్యలనే కాక ఇతర ప్రాంతాల సమస్యలను పరిశీలించే ప్రత్యేక సంఘాలలో కూడా ఆమె పనిచేశారు. ప్రయోజనకరమైన అనుభవం సంపాదించినారు. జాతీయ కార్యవర్గంలో సభ్యులుగా ఇంకా ఎక్కువ అనుభవం సంపాదించినారు.

"అయితే యార్క్ షైర్‌లోని మహిళా సంస్థలన్నింటికీ అధ్యక్షురాలుగా ఎన్నికైన తరువాతనే పెద్ద పెద్ద సమావేశాలకు అధ్యక్షతవహించడం నేర్చుకున్నారు. అయితే ఆ సమావేశాలన్నీ ఆల్బర్ట్ హాల్ సమావేశము అంత పెద్దవి కాదనుకోండి. ఆల్బర్ట్ హాల్ సమావేశం 2 గొప్ప సంఘటన. నాఅవస్థనుబయటికి చూపించలేదనుకుంటాను." అన్నారుఆమె.

కలియవలసిన పని వివరాలన్నింటినీ క్షుణ్ణంగా నేర్చుకొనడమే శ్రీమతి పైల్ విజయానికి కీలకం. ముఖ్యమైన సమావేశానికి ముందు కొన్నివారాలు పని చేస్తారు ఆమె. ఆల్బర్ట్ హాల్ సమావేశానికి చాలా ముందుగానే సమావేశంలో పరిశీలనకు వచ్చే అవకాశం ఉన్న అంశాలన్నీ చక్కగా తెలుసు ఆమెకు.

కాట్ హిల్‌లో ఉండే రోజులలో అధ్యక్షురాలుగా తన పనిలో చాలా భాగం పొద్దుటి పూటయే చేసుకొంటుంది. లండన్‌లోని ప్రధాన కార్యాలయాల్లో చాలా సేపు ఉండవలసి వస్తుంటుంది. అప్పుడప్పుడు, పని పూర్తి కాగానే స్వగృహానికి తిరిగి వెళ్లి ఇంటి పనులు చూచుకొంటుంది. మహిళా సంస్థల అధ్యక్షురాలుగా కాదు-ఉపాధ్యాయుని భార్యగా,

రెండు గుండెలు గల కుక్క

గ్రిప్కా అనే ఒక కుక్క మూడు మాసాలకు పైగా రెండు గుండెకాయలతో బ్రతుకుతున్నది. ఊపిరితిత్తులతోపాటు రెండవగుండెకాయను ప్రఖ్యాత సోవియట్ శాస్త్రజ్ఞుడు ప్లాదిమిర్ దెమిఖావ్ ఆపరేషన్ ద్వారా ఆ కుక్క శరీరంలో అతికాడు జూన్ 20వ తేదీన జరిగిన యీ ఆపరేషన్‌కు కొలంబియా విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ జేన్ హేస్లెట్ దెమిఖోవ్‌కు సహాయ పడ్డారు.

గుండెకాయనూ, ఊపిరితిత్తులనూ ఒక శరీరం నుండి తీసి మరొక శరీరానికి అతకటానికి దెమిఖో 30 పద్ధతులను రూపొందించారు. ఇప్పుడు చేసిన ఆపరేషన్‌లో ఆయన ఒక పద్ధతిని అనుసరించారు. మరొక కుక్క శరీరంనుండితీసిన గుండెకాయను ఆయన గ్రిప్కా ధమనులకూ, సిరలకూ కలిపారు. ఆ గుండెకాయ ఒక చిన్న కుక్క శరీరంనుండి తీయబడింది.

గ్రిప్కా పెద్ద శరీరంగల కుక్క,

రెండవ గుండెనూ, ఊపిరితిత్తులనూ గ్రిప్కా ఛాతీలో పొందుపర్చేందుకు విజ్ఞాన శాస్త్ర వేతలు దాని ఎడమ ఊపిరి తిత్తిక్రింది భాగాన్నిఖాళీ చేయవలసివచ్చింది. అలాఖాళీ చేయబడిన స్థలంలోనే కొత్త గుండెకాయ, ఊపిరితిత్తులు అతక బడ్డాయి.

ఆపరేషన్ తర్వాత యేలాంటి క్లిష్ట పరిస్థితులూ యేర్పడ లేదు. రక్తనాళాలు కలిపి కుట్టబడిన వెంటనే రక్తపు ప్రవం ప్రారంభమయింది. రెండు గుండెకాయల మధ్య కొంత "పనుల విభజన" జరిగింది. కొత్తగా అతుకబడిన గుండె ముందటి ఎడమ శాలికీ, మెడ యొక్క ఎడమభాగానికీ రక్త ప్రసారాన్ని జరుపుతున్నది. ముందటి ఎడమశాలి మీద కొత్తగుండె యొక్క నాడీకొట్టుకోటంతూ ఉంటుంది కుడిశాలి మీద పుట్టుకతో వచ్చినగుండె యొక్క నాడి కొట్టుకొంటుంది.

గ్రిప్కా అరోగ్యంగా ఉంటున్నది ఇప్పుడు పూర్వం కంటే బలిసింది. కూడా. ఎంతో ఉత్సాహం దానిలో కనబడుతున్నది ఉదయం పూట బయటికి తీసుకువెళ్ళినప్పుడు పురుగులనూ, చిన్నచిన్న జంతువులను పట్టటంలో మంచి చాకచక్యం చూపుతున్నది, దాని ఆరోగ్యం విషయంలో యేలాంటి ఆందోళన పడవలసిన అవసరం కనబడటం లేదని డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. అది యెంత కాలం బ్రతుకుతుందో భవిష్యత్తై నిర్ణయించాలి.

ప్రతి రోజు తీయబడుతున్న ఎలక్ట్రోకార్డియో గ్రాములు రెండు గుండెకాయలు సక్రమంగా పనిచేస్తున్నట్లు తెలియ జేస్తున్నాయి.

దెమిఖోవ్ సాధించిన యీవిజయం శాస్త్ర చికిత్సా విజ్ఞానానికి బాగా దోహదం చేస్తుంది. భవిష్యత్తులో రోగుకులమరొక శరీరం నుండి తీసినగుండెకాయలనూ, ఊపిరితిత్తులనూ, మూత్ర పిండాలను అతికించటం సాధ్యమవుతుంది.

జిల్లా కోపరేటివ్ యూనియన్లు

తెలంగాణలో నెలకొల్పబడ తాయని శ్రీ కొండా లక్ష్మణ్ వెల్లడి

హైదరాబాదు, అక్టో 15

తెలంగాణ ప్రాంత జిల్లాలలో సహకారోద్యమం బాగా వ్యాప్తి చెందడానికై జిల్లా కోపరేటివ్ యూనియన్లు యేర్పాటు చేయుటకు నిశ్చయించబడినదని హైదరాబాదు సెంట్రల్ కోపరేటివ్ యూనియన్ అధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ నిన్న విలేఖరులకు తెలియచేశారు. ఈయూనియన్లు యేర్పాటు చేయుటవల్ల జిల్లాలలో సహకారోద్యమ కార్యక్రమాలు చురుకుగా సాగడానికి వీలేర్పడగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారాయన. హైదరాబాదు, నల్లగొండ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాదు, నిజామాబాదు, మెదక్, మహబూబ్‌నగర్ ప్రాంతాలలో కోపరేటివ్ యూనియన్లు నెలకొల్పవలసిందని యీ క్రింది వారిని కోరామని శ్రీ కొండా లక్ష్మణ్ చెప్పారు. వారి పేర్లు యివి: శ్రీయుతులు మాధవరావు అవ్వారీ, విఠల్ రావ్ పావర్, బి. నరసింహారెడ్డి, వి. వి. రాజేశ్వరరావు, శాలివాహనరావు ముప్పాల్కర్, ఆర్. వీరయ్య, ఎ. వి. రామారావు, ఎస్. రాజలింగం. తెలంగాణా జిల్లాలలో పర్యటించి జిల్లా కోపరేటివ్ యూనియన్ల యేర్పాటుకు కావలసిన అవసర చర్యలు తీసుకోవలసిందని వారిని కోరడం జరిగిందని సెంట్రల్ కోపరేటివ్ యూనియన్ అధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ చెప్పారు.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఖమ్మంలో పర్యటన

గాంధీజయంతి సందర్భంలో

(స్వ. వి.)

ఖమ్మం, అక్టో 15

గాంధీజయంతి పాదయాత్రా కార్యక్రమసందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గోటిపాటి బ్రహ్మయ్య మొన్న 7వ తేదీన ఖమ్మం పట్టణం చేరుకొన్నారు. శ్రీ బ్రహ్మయ్యగారికి ఖమ్మం జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శీలంసిద్ధారెడ్డి, జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ అలగడి వెంగళరావు, జిల్లాకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా, పార్లమెంటు సభ్యుడు శ్రీ కోటపున్నయ్యగారలు, ఇంకా శ్రీయుతులు కొలిపాక కిషన్‌రావు, పర్వా శ్రీనివాసరావు, ఎస్. నరసింహారావు, గెల్లాకేశవరావు తదితర కాంగ్రెస్ పెద్దలు స్వాగతంచెప్పారు.

అనంతరం స్థానిక వర్తక సంఘ కార్యాలయంలో శ్రీ శీలంసిద్ధారెడ్డి గారిఅధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరుపబడింది. శ్రీసిద్ధారెడ్డి గారు అధ్యక్షులుకార్యకర్తలకు పరిచయం చేశారు.

శ్రీ బ్రహ్మయ్యగారు ప్రసంగిస్తూ "కాంగ్రెస్ సంస్థ యొక్క పర్వతోముఖ పటిష్ఠత, కార్యక్రమం, ఆశయం వివరణాత్మకంగా చేర్కొన్నారు. పూజ్యబాపూజీ ప్రేమించి, అభిమానించి ఆ సంస్థ ద్వారా విశ్వజనీనమయ్యారు. చేలాది జాతీయ భక్తులు దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో తమ సర్వస్వాన్ని అర్పించినవీరు తెన్నులు మనల్ని ఆశ్చర్యచకితుల్ని చేస్తాయన్నారు. శ్రీబ్రహ్మయ్యగారుకాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలు పూర్వంఇస్పష్టతీవలావున్నా యోనమీ కీస్తు 'ఆవాటిసంగ్రామంలో పోటీపడి బ్రిటిష్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించిఉద్యమాన్ని ముందుకు తీసుకపోయారు. అందులోనే వారు అమితావదాన్ని పొంది విజయవరంపరను సాధించారు. అయితే నేడు సంగ్రామస్థితి లేదు. ప్రతికార్యక్రమంలోప్రజాస్వామికంగా ఎన్నికలద్వారా వచ్చిన ప్రజాప్రతినిధులే పరిపాలనా భారాన్ని స్వీకరిస్తున్నారు. ఈ ఎన్నికలవల్ల ఎవరు పదవీధరులు కావాలోనన్న సమస్యపై రాజకీయంగా ప్రకటమైనప్పటికీ కొన్ని అభిప్రాయ భేదాలు పొడచూపవచ్చును. అదికేవలం నేవాభావంకలవారికి బాధగా పరిణమించదు" అన్నారు.

ఖమ్మంజిల్లాను నేను అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడే తెలంగాణా జిల్లాలలో తొలిసారిగా పర్యటించాలనుకున్నాను. ఇక్కడ భద్రాద్రి రామయ్య వుంటున్నాడు. ఇది చారిత్రక ప్రసిద్ధిగలిగిన జిల్లా. లోగడ ఇక్కడ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయ మహాసభలు బ్రహ్మాండంగా జరిగాయి. ఈ సభలు అఖిలభారత స్థాయిలో సభలకువలెవుండి సన్నెంతో ఆకర్షించాయి. ఈజిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తల సమైక్యత యెంతో ఆశాజనకంగా, ఫలప్రదంగా గోచరిస్తున్నదని శ్రీ బ్రహ్మయ్యగారు అన్నారు.

బ్రహ్మయ్యగారి ఉపన్యాసానికి ముందు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శీలంసిద్ధారెడ్డిగారు, ఇటీవల స్వర్గస్థులైన అటవీశాఖ మంత్రి కీ. శే. పల్లంరాజుగారు, డా॥ సుబ్బరాయన్ (మహారాష్ట్ర గవర్నర్) గారల మృతికి మరియు జిల్లాలోని ప్రముఖ కాంగ్రెస్ కార్యకర్త, మండల కాంగ్రెస్ అధ్యక్షుడునైన గండ్రి రామచంద్రరావు దుర్మార్గులచే హత్యగావింపబడినందుకు సంతాపం తెలుపుతూ తీర్మానంచదివి వినిపించారు.

శ్రీబ్రహ్మయ్య ప్రథమంగా కాంగ్రెస్ ఆశయాలకొరకు బలిఅయిన శ్రీ గండ్రి రామచంద్రరావుకు జోహార్లర్పించారు- జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ అలగడి వెంగళరావు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియాగారలు ప్రసంగించారు.

శ్రీ బ్రహ్మయ్యగారు, జిల్లాలోని కొత్తగూడెం, భద్రాచలం, కల్లూరు, వైరా, తల్లాడ, మొదలైన ప్రాంతాలలో పర్యటన జరిపారు.

కోసిగిలో జాతీయ మహాసభ నిరోధ దినోత్సవం

మహబూబునగర్, అక్టో 15

జాతీయ మహాసభ నిరోధ దినోత్సవం యిటీవల కోసిగిలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరయిన ప్రముఖులలో అధికారులు అనధికారులుకలరు. ఈ సందర్భంలో జరిగిన సభకు నారాయణపేట ఆర్. డి. ఓ. శ్రీ కె. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు. కొడంగల్ పంచాయతీ సమితి ఉపాధ్యక్షులు శ్రీ అనంత విఠల్‌రావు ఇంకాతదితరులు సభలో ప్రసంగించారు.

గతనెలలో యీ బ్లాక్‌నందు పారంభించబడ్డ శివయోజన విద్యా కేంద్రాలు తృప్తికరంగా పనిచేస్తున్నాయి.

క్షేత్రసమాచారం

టొమాటో తోటపై బోరాక్సు ప్రభావం

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థయందు జరిపిన పరిశోధనలను బట్టి రామములగ (టొమాటో) తోట మీదగనుక "బోరాక్సు" మందును చల్లినట్లయితే కుక్కుమూతి కాయలు కాయవనియూ, అలాగే రామములగ పండ్లకు చక్కటిరంగు వచ్చేటట్లు చేయవచ్చునియు తెలియవచ్చింది. అంతేకాదు, ఈ మందును చల్లుట మూలముగా రామములగ కాయలు పగులుటగాని, నెఱలిచ్చుటగాని జరగదట!

రామములగ వెంచేతోట భూమిలో గనుక బోరాను లోపించిన రామములగ మొక్కలు పైకి పెరగవు. అవి పూదవలె నేలనంటిపెట్టుకొనే వుంటాయని ఈ పరిశోధనలు తెలుపుతున్నాయి. ఇలాంటి మొక్కలనుండి కుక్కుమూతి కాయలు, సరియైన రంగు రాని పండ్లూ లభిస్తాయి.

బోరానులోపాన్ని సరిచేయడానికి పైరుమీద మూడుసార్లు "బోరాక్సు" కలిపిన నీటిని పిచికారీచేయాలి. నాటు వేయడానికిముందు, టొమాటో నారు మడిమీదనే మొదటిసారిగా పిచికారీ చేయాల్సివుంటుంది. నాటిన తర్వాత మూడు లేక నాలుగు వారాలకు రెండవసారిగానూ, అవసరమనుకుంటే ఆతర్వాత మరిమూడు లేక నాలుగు వారాలకు మూడోసారిగా "బోరాక్సు" కలిపిన నీటిని పిచికారీ చేసిన మంచిది.

నాలుగ గాలన్లనీటిలో రెండు లేక రెండున్నర ఔన్సులు (అయిదు లేక ఆరుతులాలు) బోరాక్సు మందును కలిపి పిచికారీచేయాలి. ఒక ఎకరా పైరుమీద 50 నుండి 60 గాలన్లమందు నీటిని పిచికారీ చేయాల్సివుంటుంది.

ముఖ్యముగా తేలికయిసుక భూములందు, అలాగే సున్నపు పాలెక్కువగానున్న భూములందు "బోరాను" లోపం కన్పిస్తుంది. ఒక్కొక్కపుడు సున్న మెక్కువగా వేసిన, ఆ భూములందు బోరాను చాలాతక్కువగా లభ్యమవుతుంది.

తేలికగా, చౌకగా నీటిని తోడుటకు బీహార్ పెడల్ పంపు

పైరుల కవసరమైననీటిని తేలికగా, చౌకగా తోడుటకుగాను, ముఖ్యంగా చిన్నకారు రైతులకు "బీహారు పెడల్ పంపు" ఎంతో ఉపయుక్తముగా వుంటుంది బీహారు వ్యవసాయశాఖవారిచే కనిపెట్టబడిన ఈ పంపును ఒకే ఒకమనిషి నాలుగు గంటలపాటు శ్రమ లేకుండా తేలికగా తొక్కి నీటిని తోడవచ్చును.

10 నుండి 12 అడుగులలోతునుండి, ఈ పంపుద్వారా నీటిని 1,800 గాలన్ల చొప్పున తోడవచ్చును. నాలుగడుగులంకంటె తక్కువ లోతునుండి గంటకు 3000 గాలన్ల నీటిని ఈ పంపుద్వారా తోడవచ్చును.

ఈ పంపు ఖరీదు రు 150/- లు మాత్రమే! అయిదేళ్ళపాటు నిశ్చేపంగా పనిచేస్తుంది.

మామూలుగా తక్కువలోతునుండి నీటిని తోడుటకుపయోగించే గూడ, పథం, నత్తగుల్ల పంపులాంటి వాటికి బదులు, ఈ పంపును చక్కగా వినియోగించవచ్చును. గూడ, పథంలాంటి వాటితో నీటినితోడుట శ్రమతో కూడినపని. పైపెచ్చు ఎక్కువ కూలీ అవుతుంది.

గూడ, పథాములకంటే తక్కువ శ్రమతో ఎక్కువనీటిని "బీహారు పెడలు పంపు"తో తోడవచ్చును. ఈ కొత్త రకపు "బీహారు పెడలు పంపు" ఒక ట్రాలీకి అమర్చబడివుండుటచేత ఎక్కడబడితే అక్కడకు సునాయాసంగా తీసికొని వెళ్ళవచ్చును.

ఔషధాలపట్ల ఆసక్తిలేని వ్యక్తి

కొలంబో, అక్టోబర్ 15

"ఔషధాలంటే నాకు అనిష్టం చాలాకాలం నుండి నేను ఔషధాలను తీసుకోమట మానివేశాను ఇతరులుగూడ ఔషధాలను తీసుకోగూడదని సలహా యిస్తున్నాను" అని శ్రీ నెహ్రూ తెలిపారు.

కొలంబోలోసమీపాన నవిశ్వాలో ఆయుర్వేద పరిశోధక సంస్థను ప్రారంభిస్తూ అదృష్ట వశాత్తు నాకెవుడు జీవ్రి అనారోగ్యానికి గురికాలేదని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఈమధ్య మందు బుడేవిం చుటవల్ల నేను నెమ్మదయ్యానని తోను. వాటిని సేవించకున్న యింకా బాగుండే వాడినేమో. మందులను సేవించుటవల్ల తర్వాత కలుగు పరిణామాలను నేను సహించను. వ్యాధినిరోధక శక్తిని ఔషధాలంటే గూడ నాకనిష్టమే. వ్యాధిరాన్నా యీ ఔషధాలు ప్రమాదకారి కావు అయినా వాటితో సమానమైనదేనని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రభుత్వోద్యోగుల వినిమయ సహకార సంఘాలకు ఆర్థిక సహాయం

అందజేయుటకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 15

ప్రభుత్వోద్యోగులకై హైదరాబాదు, విజయవాడ మరియు అన్ని జిల్లాల ప్రధాన కేంద్రాలలో ప్రారంభించబడు పైలెట్ వినిమయ సహకార సంఘాలకు ఆర్థిక సహాయమంద జేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. నేడు జరిగిన మంత్రిమండలి సమావేశములో యీ నిర్ణయము చేయబడింది.

వినిమయ సహకార సంఘాల ద్వారా ప్రభుత్వోద్యోగులకు అత్యవసర వస్తువులను తక్కువ ధరలకు లభింపజేయుటకు పథకము ఉద్దేశించబడింది.

సహకార సంఘాల వాటాధనానికి ప్రభుత్వము పెట్టుబడి పెట్టుటేగాక నిల్వంది కగు వ్యయాన్ని, సరుకుల నిలువ యుంచు గోదాముల కిరాయాను భరిస్తుంది.

పై పథకం క్రింద 1965వరకు ప్రభుత్వానికి రు. 14.8 లక్షలు ఖర్చు అవుతుందనిఅంచనా వేయబడినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

సహకారసంఘాలకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇచ్చు రు. 75 లక్షల ఋణానికిగూడ ప్రభుత్వము పూచీ పడుతుంది.

ప్రస్తుతానికి 20వేల ప్రభుత్వోద్యోగులకే యీ పథకం వర్తిస్తుంది. లాభదాయకమని ఋజువైతే ముందు ముందు తాలూకా కేంద్రాలకుగూడ విస్తరింపబడును. పథకంవల్ల ప్రతి ఉద్యోగికి నెలకు 10 నుండి 12 రూపాయల లాభం కలుగుతుంది ప్రభుత్వానికి ప్రతి ఉద్యోగిపై రు. 2-50 పైసలు ఖర్చవుతుంది అని ప్రభుత్వ ప్రతినిధి తెలిపాడు.

అనంతమైన ఆహార సంపద

మానవుడు గనుక తనప్రతిభ, ప్రజ్ఞ, సద్వినియోగం చేయగల్గితే, ప్రపంచములో భగవంతుడు సృష్టించిన ప్రతి చిన్నవస్తువునీ, తన అవసరాలకి వినియోగించుకోవచ్చు. ప్రపంచములో చాలామందికి కావల్సినంత ఆహారం లభించడంలేదు. కాని ఆహారంఅక్షేపాలములో ఎదిగేదిగానే ఉండాలా? గోధుమ, బియ్యం తప్ప మిగిలినవి ఆహారాలుకావా? అన్నప్రశ్నకూడా ఆలోచించాలి. నిజానికి అవిమాత్రమే ఆహారంకాదు. ఈ మధ్య జరిగిన పరిశోధనలవల్ల సముద్రతీరాలలో దొరికే సముద్రపునాచని (దీనిని ఆంగ్లములో ఆల్గే అంటారు) చాలా పుష్టికరమైన ఆహారమని కనిపెట్టారు. దీనివల్ల సముద్రతీరాలుగల దేశాలు తమఆహారసమస్యని తేలికగా పరిష్కరించుకోడానికి వీలవుతుంది. ప్రస్తుతం దీనిని పరిశ్రమలలోనూ, వ్యవసాయ వైద్య అవసరాలకోసం వినియోగిస్తున్నారు. హేంబర్గు నగరములో ఒకసంఘం, సముద్రపుతీరాలలో లభించే యీ నాచుని ఆహార అవసరాలకు వినియోగించడానికి పరిశోధనలు జరుపుతున్నారు.

అభివృద్ధిలో వెనుకబడిన దేశాలలో ఇది అనంతముగా లభిసుంది. దానిని ఆదేశాలలలో యింతవరకూ ఏవినియోగానికీ తీసుకురాలేదు. అందుచేత వీరా ప్రాంతాల శాస్త్రవేత్తలతోనూ, పరిశోధనలుజరిపే ఇంజనీర్లతోనూ, పారిశ్రామిక సంస్థలతోనూ, దీనిప్రయోజనాలగురించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి దానిని వాణిజ్యపాయాలో వినియోగానికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు.

ఆల్గే అనే యీ నాచు పారిశ్రామికముడి పదార్థంమాత్రమేకాక, పశువులకి ఆహారముగా ఉపయోగిస్తోంది. కాని దీనిలో మానవులకి అవసరమైన చాలా విటమిన్లు, హార్మోన్లు ఉండడం చేత ఆహారపదార్థంగా వుపయోగించవచ్చునని యీ హేంబర్గు సంఘంవారు అభిప్రాయపడుతున్నారు.

అందుచేత వీరు యీ సముద్రపు నాచు వినియోగానికి తీసుకురాదల్చుకున్న వారికి కావల్సిన సాంకేతిక సలహాలు యిస్తుంది. ఈ ఆల్గేని ఉపయోగిస్తున్న దేశాలలో దానిని ఏ విధంగా వాడుకున్నారో, అది యితర దేశాలకు తెలియచేస్తుంది "బోటానికా మెరీనా" అనుపేరిట ఒక అంతర్జాతీయ పత్రిక నిర్వహించి దానిలో ముఖ్యముగా ఆల్గేని గురించీ, యితర సముద్రపు మొక్కలగురించీ తెలియచేస్తుంది. ఈ పత్రికకి 42 దేశాలలో ప్రచారంఉంది. కాలిఫోర్నియా కోస్తాలో యీఆల్గేని సాగిస్తారా, పశ్చిమ ఆఫ్రికా తన్నులవరకూ ప్రత్యేకపుర కాల నౌకలు సముద్రం నుంచి బయటికి తీస్తాయి.

గ్లోబల్

అర్కన్ ప్రముఖుల జీవితసంగ్రహకోశం

80,000 మంది ప్రముఖుల జీవితాల్ని సేకరించి ప్రకటించే ఉద్యమం

మ్యూనిచ్, అక్టోబర్ 15

ఐవేరియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌కి సంబంధించిన చరిత్ర సమితి వారి ఆధ్వర్యాన్ని ప్రసిద్ధ జర్మనుల జీవిత సంగ్రహాలు గ్రంథ రూపములో వెలువరించడానికి ఒకపథకం తయారు చేసేరు. ఈ కార్యక్రమంలో అనేక మంది చరిత్రకారులతోకూడిన ఉద్యోగ వర్గం 2500 మంది రచయితలుపాల్గొంటారు. వారిలో పశ్చిమజర్మనీప్రధానాధ్యక్షుడు తియోడార్ హెస్ కూడ ఉన్నారు. పని పూర్తి కావడానికి దాదాపు 20 సంవత్సరాలుపట్టును. ఈ కోశంలో 80,000 మంది జీవితాలు చేరి ఉంటాయి. వీరు ఒక పశ్చిమజర్మనీకే చెందినవారే గాక జర్మన్ భాష మాట్లాడేవారందరుఇందుచేరిఉంటారు. అయితే ఇది నిజానికి శాస్త్రయుక్తంగా తయారు చేసిన జర్మన్ జీవిత సంగ్రహకోశ మవుతుంది.

పద్ధతిసారిగా 50 యేండ్లక్రిందట 1912 లో యిటువంటి ప్రయత్నము ఒకటిముగిసింది. అందు 5వ సంపుటాల్లో భిన్న వృత్తుల్లో పేరు ప్రఖ్యాతులు గడించిన వారి జీవితవిశేషాలుచేర్చారు. అందులో వాటి జర్మన్ సామ్రాజ్యాధిపతులు, రాజులు, రారాజులు, చక్రవర్తులు, మతప్రవక్తలు, కవులు, విజ్ఞానులు, కళాకారులు, రాజ్యతంత్రజ్ఞులు విద్వాంసులు చేరారు. దేశసరిహద్దులు పాటించలేదు. దీనికి కారణం కళ, వైద్యం, విజ్ఞానం అన్న వాటి విషయంలో భూగోళసరిహద్దులు పాటించడం సమంజసం కాకపోవడమే. వాటి కోళమే వేటికి ప్రమాణం. అయితే ఈ లోపున దానికిఅనుబంధసంపుటాలు ప్రకటించడానికి ప్రయత్నాలు సాగినాయి. అందులో యుద్ధం మధ్యకాలములో 1943 లో ఒకటి. కాని పని సాగటానికి అనేక ఆటంకాలు వచ్చి మొదటి సంపుటి 1953 వరకు వెలుగు చూడలేదు. ఆతరువాత వాటి వెలుగు సంపుటాలు ప్రకటితమయ్యేయి.

క్రొత్తగ తలపెట్టిన జీవితసంగ్రహకోశంలో జర్మన్ భాషా ప్రాంతంలో ప్రసిద్ధికెక్కిన మహాపురుషుల జీవిత కథలుంటాయి, ఆస్ట్రియన్, స్విస్ వారిని కూడా చేర్చారు. నెదర్లాండ్స్, పోలాండ్, గ్రీస్ రష్యాదేశాల చరిత్రలో పాల్గొన్న జర్మన్ యువరాజుల జీవిత విశేషాల్ని చర్చించడానికి చోటు కల్పించారు.

"ఐవేరియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్" ఈ జీవిత సంగ్రహకోశం తయారు చేయడానికి పూనుకోవడం కాకతాళీయం. జీవిత సంగ్రహకోశం తయారుచేయడానికి ఆర్థిక సహాయం చేసిన ఐవేరియ రాజు రెండవలుడ్విగ్ విజ్ఞాన శాఖల్లోనే గాక కళా సంబంధమైన శాఖల్లో కూడా ఆదరం చూపించేవాడు. ఆయన ఒక చరిత్రకారుల సమితిని మ్యూనిచ్‌లో ఏర్పాటుచేశాడు

ఇంతకీ ఈ బృహద్గ్రంథం తయారు చేయడం సులభమైందికాదు. 70,000 మంది ఏదో విధంగా ఖ్యాతి గడించిన స్త్రీ పురుషుల జీవితాల్ని పరిశీలించారు అయితే ఇందు 80 000 మందిని మాత్రమే ఎన్నుకుంటారు. ఈ కోశములో స్థానం సంపాదించాలంటే రాజకీయ వేత్తగా గాని, కనిగాగాని విజ్ఞానిగా గాని, పారిశ్రామిక వేత్తగాగాత ఖ్యాతి గడించాలి. ఒక్కొక్కరి జీవిని విశేషాలు ఇరవై పంక్తులకు తక్కువ గాకుండా పదిపుటలు మించకుండా ఉండేలాగున ఏర్పాటుచేశారు. కాని ప్రథమ కూర్పులో ఒక బిస్మార్క్ జీవిత గాథకే 2.0 పుటలు కేటాయించారు. ఇప్పుడు అలాగకాదు. ప్రతి శీర్షిక వ్యక్తిని గూర్చిన సమాచారమూ ముచ్చటించి వంశావళిని పేర్కొంటారు. ఈ వంశావళి సమాచారం సాంఘిక వేత్తలకు అవసరముంటుంది. తరువాత యథార్థ జీవిత గాథను వివరిస్తారు. (యు.పి.ఎస్.)

ఆంధ్రనాటక కళాపరిషత్తు

హైదరాబాదు, అక్టో 15

ఆంధ్రనాటక కళాపరిషత్తు 28 వ మహాసభల సందర్భంగా పరిషత్తు కార్యాలయం డిసెంబర్‌లో సాహిత్యాడీలోని (ఆదర్శనగర్ కాలనీ) రాష్ట్రసంగీతనాటకఅకాడమీ కార్యాలయములో ఏర్పాటుచేయబడుతుంది. శ్రీ పోతుకూచి సాంబశివరావు యీ కార్యాలయం ఇన్‌ఛార్జిగా ఉంటారు. నాటకకళా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. అప్పారావు జాయింట్ సెక్రటరీగా కార్యవర్గసభ్యుడగు శ్రీ వి. వెంకటరత్న ప్రసాద్‌ను నామినేట్ చేశారు.

జీపు ప్రమాదములో బాలికకు తీవ్రగాయాలు

జోగిపేట, అక్టో 15

జోగిపేటలో యీనెల 12 న ఒక జీపుప్రమాదములో బాలికకు తీవ్రగాయములు తగిలినవి. చార్మిబార్ కంపెనికి చెందిన ఈజీపు జాకూరుకు వెళ్ళి వస్తుండగా 10 సంవత్సరాల బాలికకు దీనాని ఆబాలిక నెత్తికి బలమైన గాయము తగిలింది.